WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 106 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 6 జూన్ 2026 | వెల : 2-00



## గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

- పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్
- గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతం మాదే, వెంటనే ఖాళీ చేయండి
- పాక్ ఎన్నికల ప్రణాళికపై భారత్ ఆగ్రహం

2




## భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

- 5గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ల అభివృద్ధి
- డేటా సెంటర్ దిగ్గజం ఎయిర్‌ట్రంక్ భారీ ప్లాన్
- ఇండియాలో రూ.3లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధం

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- రాష్ట్రంలో 50% పచ్చదనమే లక్ష్యం
- గ్రీనరీలో ఏయూ ఆదర్శం కావాలి
- సైకిల్ తొక్కడం అలవాటుగా మారాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖలో సైకిల్ తొక్కిన సీఎం





సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై జరిగిన జాతీయ సదస్సులో పాల్గొన్న అనంతరం సీఎం చంద్రబాబు తిరిగి హెలిప్యాడ్‌కు చేరుకునేందుకు సైకిల్‌పైనే వెళ్లారు. నోవోటెల్ హోటల్ నుంచి ఏయూ వరకు మళ్లీ సైకిల్ తొక్కారు. బీచ్ రోడ్డులో జరిగిన ఈ సైకిల్ ర్యాలీలో నేవీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ట్రాఫిక్ సిబ్బందికి సీఎం కొన్ని సైకిళ్లు అందజేశారు. ఆరోగ్యానికి, పర్యావరణానికి సైకిల్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఇంట్లోనూ సైకిల్ ఉండాలని సూచించారు. 'విశాఖకు డేటా సెంటర్లు వస్తుంటే కొందరు ఓర్చుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో అనేక అవకాశాలకు విశాఖ కేంద్రం అవుతుంది. మున్ముందు అన్ని దేశాల నుంచి ప్రజలు నేర్చుకునేందుకు, పనిచేసేందుకు విశాఖ వస్తారు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

విశాఖపట్నం/అమరావతి, స్వర్ణసాగరం

రాష్ట్రంలో 2047 నాటికి 50శాతం పచ్చదనం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రోజురోజుకీ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని.. విపరీతమైన ఎండలు లేదంటే తుపాన్లు వెంటాడుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై రెండు రోజులపాటు జరగనున్న జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు విశాఖకు వచ్చిన చంద్రబాబు... శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మైదానంలో మొక్కనాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఎండలు తగ్గించాలంటే చెట్లు పెంచాలి. రాష్ట్రంలో 5 కోట్ల విత్తన బంతులు (సీడ్ బాల్స్) చల్లుతున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పచ్చదనానికి కృషి చేస్తున్నారు. తిరుమల చూస్తే 89.5శాతం పచ్చదనంతో ఉంది. వందేళ్ల చరిత్ర గల ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 25 శాతమే పచ్చదనం ఉంది. ఇప్పుడే ఆంధ్ర వర్సిటీ వీసీకి ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని చెప్పా. స్వచ్ఛత, పచ్చదనం, పర్యావణానికి ఏయూ క్యాంపస్ ఆదర్శంగా మారాలి. ఇక వర్సిటీపై దృష్టి పెడతా. ప్రపంచంలోని అన్ని రకాల మొక్కలను తెచ్చి ఏయూను బయో డైవర్సిటీ పార్కుగా మార్చాలి. నెట్ జీరో క్యాంపస్‌గా తయారు చేయాలి. ఏయూలో క్యాంపస్‌కు అవసరమైన వంద శాతం విద్యుత్‌ను - మిగతా3లో



## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

- దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, సరిహద్దుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

2



## పారిశ్రామిక వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం

- వన్యప్రాణుల కోసం సేఫ్ టన్నెల్స్
- గ్రీన్ హైవేల దిశగా ఎన్‌హెచ్ఏఐ అడుగులు
- థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌తో రహదారుల నిర్మాణం
- వర్షపు నీటి సేకరణకు 13 సరోవరాలు
- శబ్ద కాలుష్యం నుంచి రక్షణ కోసం శబ్ద నిరోధకాల ఏర్పాట్లు

2

# పోలవరానికి మహానది జలాలు!

- 147 టీఎంసీలు మళ్లించేలా గోదావరికి అనుసంధానం
- ఉత్తరాంధ్రకు నీరందించేలా ప్రవాహ మార్గం మార్పు
- జాతీయ జల అభివృద్ధి సంస్థ సమావేశంలో అంగీకారం



అమరావతి, స్వర్ణసాగరం

మహానది-గోదావరి నదుల అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేలా ప్రవాహ మార్గంలో మార్పులు చేశారు. ఈ మార్పులతో మహానది నుంచి పోలవరానికి సుమారు 147 టీఎంసీల జలాలు చేరుతాయి. ఫలితంగా ఉత్తరాంధ్రకు, పలు ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టు స్థిరీకరణకు మహానది జలాలు ఉపయోగపడనున్నాయి. ఇంతకుముందు మహానది నుంచి - మిగతా3లో

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది
- గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవకాశాలకై ప్రయత్నిస్తోంది
- కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారు
- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు

2



# వెరిఫికేషన్ కాల్ లెటర్ వస్తే జాబ్ వచ్చినట్లు కాదు

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్‌పై వస్తున్న వదంతులను ప్రభుత్వం ఖండించింది. ఈ నియామకాల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జీఏడీ, విద్యా శాఖ, క్రీడా శాఖల ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. నిబంధనల విషయంలో ఎక్కడా ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించామని వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మీడియాతో మాట్లాడి పలు కీలక విషయాలపై పూర్తి వివరణ ఇచ్చారు.

### కొత్త విధానం వల్లే గందరగోళం

రాష్ట్రంలో తొలిసారిగా కొత్త విధానంలో ఇంత భారీ స్థాయిలో డీఎస్సీ రిక్రూట్‌మెంట్ చేపట్టారు. దీనివల్లే అభ్యర్థుల్లో కొంత గందరగోళం నెలకొని ఉండొచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. గత కొద్ది రోజుల నుంచి హారిజాంటల్ రిజర్వేషన్ల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్టికల్ రిజర్వేషన్లు, హారిజాంటల్ రిజర్వేషన్ల అమలు విధానం పూర్తిగా వేర్వేరుగా ఉంటుందని అభ్యర్థులు గమనించాలన్నారు.

### జీవో 77 ఆధారంగానే నియామకాలు

గత ప్రభుత్వం 2023 ఆగస్టు 2వ తేదీన హారిజాంటల్ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ 77ను జారీ చేసింది. ఆ జీవోలో పొందుపరిచిన నిబంధనల ఆధారంగానే డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్ ప్రక్రియను చేపట్టారు. ఈ కొత్త పద్ధతి ప్రకారం హారిజాంటల్ రిజర్వేషన్లకు స్థిరమైన (ఫిక్స్‌డ్) రోస్టర్ పాయింట్లు ఉండవు. ఈ విషయాన్ని అభ్యర్థులు అర్థం చేసుకోవాలని జీఏడీ-సర్వీసెస్ స్పెషల్ సీఎస్ ఎస్ఎస్ రావత్ సూచించారు. ఇంత పెద్ద ఎత్తున రిక్రూట్‌మెంట్ చేపట్టడం, అందులోనూ కొత్త నిబంధనలు అమలు చేయడం ఇదే



తొలిసారి అని ఆయన గుర్తుచేశారు.

### సుప్రీంకోర్టు తీర్పు మేరకే ఎంపిక

డీఎస్సీ నియామకాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, మార్గదర్శకాలను పక్కాగా అమలు చేశారు. వర్టికల్ రిజర్వేషన్ విధానాన్ని క్రమపద్ధతిలో పాటించారు. మెరిట్ లిస్ట్ ఆధారంగానే పోస్టుల భర్తీ జరిగింది. ఏ కేటగిరీకి చెందిన పోస్టులను, ఆ కేటగిరీ అభ్యర్థులకే కేటాయించారు. ఎవరికైనా అసంతృప్తి ఉంటే, తమకు ఉద్యోగం ఎందుకు రాలేదో కారణాలను అభ్యర్థులు స్పష్టంగా తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు.

### స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాపై స్పష్టత

స్పోర్ట్స్ (క్రీడలు), దివ్యాంగుల కోటా పోస్టుల భర్తీపై కూడా అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఈ విభాగాలకు రోస్టర్ పాయింట్లు ఉంటాయి. అయితే గతంలో స్పోర్ట్స్ కోటాకు సెపరేట్ పాయింట్ ఉండేది. కానీ, ఇప్పుడు ఆ విధానం లేదు. అలాగే, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడే ఏ పోస్టు ఎవరికో ముందుగానే చెప్పే పద్ధతి ఇప్పుడు అమలులో లేదని స్పష్టం చేశారు. ఎవరు ఏ కేటగిరీ నుంచి ఎంపికైతే, ఆ కేటగిరీలోనే పోస్టు భర్తీ చేస్తామని తెలిపారు.

### కాల్ లెటర్ వస్తే ఉద్యోగం వచ్చినట్లు కాదు

చాలా మంది అభ్యర్థులకు కాల్ లెటర్ వచ్చినా ఎందుకు సెలెక్ట్ కాలేదన్న అనుమానాలు ఉన్నాయి. అభ్యర్థులకు మొదట వచ్చింది కేవలం 'సర్టిఫికెట్ వెరిఫికేషన్ కాల్ లెటర్' మాత్రమేనని అధికారులు చెప్పారు. దాన్ని చూసి ఉద్యోగం వచ్చేసిందని భావించడం సరికాదన్నారు. మెరిట్ జాబితాలో ఉన్న ఎవరైనా రెండు, మూడు చోట్ల (వేర్వేరు పోస్టులకు) ఎంపికయ్యే అవకాశం ఉంటుంది. కానీ, ఆ అభ్యర్థి ఏదో ఒక చోట మాత్రమే ఉద్యోగంలో చేరతాడు. అప్పుడు మిగిలిన

# లాసెట్‌లో మావోయిస్టు మాజీ అగ్రనేత సత్తా

మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి (దేవ్‌జీ) న్యాయవాద వృత్తిలో కొనసాగాలనుకుంటున్నారు. దీనికోసం ఇటీవల ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్షలు రాశారు. ఆ ఫలితాలు గురువారం విడుదల కాగా, దేవ్‌జీ 57 మార్కులు సాధించి 349వ ర్యాంకును సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో ఆయన పోలీసులకు లొంగిపోయిన విషయం తెలిసిందే.

### ఇటీవల ఇంటర్ పరీక్షకు హాజరు

దేవ్‌జీ 1980-82 సంవత్సరాల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (ఎంపీసీ) చదివారు. అయితే ఓ సబ్జెక్టు మిగిలిపోవడంతో ఆయన ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతిని తీసుకున్నారు. మే 13న ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు. దీనికి సంబంధించిన ఫలితాలు ఇంకా విడుదల కాలేదు. న్యాయ విద్యలో చేరాలనే కోరికతో ఈ ప్రవేశ పరీక్షలు రాసి అర్హత సాధించారు. 57 మార్కులతో 349వ ర్యాంకును కైవసం చేసుకున్నారు.

### ఫలితాలు విడుదల చేసిన ఉన్నతాధికారులు

తెలంగాణ లాసెట్, తెలంగాణ పీజీఎల్‌సెట్ -2026 ప్రవేశ పరీక్షల ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేశారు. పీజీ లా కామన్



ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ పీజీఎల్‌సెట్), మూడు, ఐదు సంవత్సరాల లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ లాసెట్) ప్రవేశ పరీక్షలను ఈ సంవత్సరం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం మే 18న నిర్వహించింది.

### లాసెట్ ఫలితాలిలా

లాసెట్ ప్రవేశ పరీక్షల్లో సుమారుగా 73 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈసారి 66,864 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 54,374 మంది ఈ పరీక్షలు రాశారు. అందులో 39,673 మంది కనీస మార్కులు సాధించారు. వీరంతా కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో 60 సంవత్సరాలు దాటిన వారు మూడేళ్ల ఎల్ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్ఎల్‌బీలో 21 మంది ఉండగా ఎల్ఎల్ఎంలో 82 మంది అర్హత సాధించారని వెల్లడించారు.

అసలెవరీ దేవ్‌జీ

జగిత్యాల జిల్లా కోరుట్లకు చెంది తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్? జీ ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్నారు. తర్వాత 1980 దశకంలో నాటి పీపుల్స్?వార్? కార్యక్రమానికి ఆసక్తుడై దానిలో చేరారు. అప్పట్లో జగిత్యాల జైత్రయాత్రతో ఉత్తర తెలంగాణలో ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమ ప్రభావంతో అప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చదువును మధ్యలోనే వదిలేసి రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ భావజాలానికి ఆకర్షితుడయ్యారు. అనంతరం తిప్పిరి తిరుపతి ఉద్యమంలోకి ప్రవేశించారు.

### అనేక పేర్లతో చలామణి అవుతూ

తెలుగు, హిందీ, గోండి భాషల్లో దేవ్?జీ అనర్గళంగా మాట్లాడగలరు. ఈయన దేవ్‌జీ, సుదర్శన్?, సంజీవ్?, కుమ్ముదాదా అనే ఇరత పేర్లతో చెలామణి అయ్యారు. దేవ్?జీ మొదట్లో గడ్చిరోలి ప్రాంతంలో దళ సభ్యుడిగా చేరారు. తర్వాత ఏరియా, డివిజినల్ కమాండర్?గా అనేక పదవుల్లో పనిచేశారు. దండకారణ్యం ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2001లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు ఇన్‌ఛార్జిగానూ గతంలో పనిచేశారు. సెంట్రల్ రీజినల్ బ్యూరో(సీఆర్‌బీ)కు దేవ్?జీ మార్గదర్శకత్వం వహించారు. పొలిట్ బ్యూరోలో సభ్యుడిగానూ ఉన్నారు.

## దుగరాజపట్నం పోర్టు భూముల పరిహారంపై కసరత్తు

రైతులకు త్వరలో నష్టపరిహారం - జేసీ గోవిందరావు



స్వర్ణసాగరం, వాకాడు, జూన్ 5:

వాకాడు మండలంలోని తూపిలిపాలెంలో ప్రతిపాదిత దుగరాజపట్నం పోర్టు నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ గోవిందరావు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.581 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సూళ్లూరు పేట ఆర్డీవో దేవేందర్ రెడ్డితో కలిసి పోర్టు ప్రభావిత రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలు, డిమాండ్లు తెలుసుకున్నారు. పోర్టు నిర్మాణానికి రైతులు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఎకరాకు రూ.45 లక్షల పరిహారం ఇవ్వాలని కోరినట్లు జేసీ పేర్కొన్నారు. రైతుల అభ్యర్థనలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులందరూ ఏకాభిప్రాయానికి వస్తే రెండు నెలల్లోపే పరిహారం పంపిణీ పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. అలాగే వచ్చే వారం జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. పోర్టు నిర్మాణం కోసం పామంజి, పాతేటివారిపాలెం, వాగర్రు, వాలమేడు గ్రామాల్లో భూముల సేకరణ చేపట్టినట్లు అధికారులు వివరించారు. ఇందులో 217 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయని తెలిపారు. ఆక్రమణలో ఉన్న భూముల విషయంలో కూడా రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదై ఉంటే అర్హులైన వారికి ప్రభుత్వం ద్వారా పరిహారం అందజేస్తామని జేసీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామకృష్ణ, వైస్ ఎంపీపీ వెంకటరమణయ్య, దామోదరరెడ్డి, మధురెడ్డి, కృష్ణమూర్తి, పురుషోత్తంరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గునపాడులో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



స్వర్ణసాగరం,చిట్టమూరు, జూన్ 5:

ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. చిట్టమూరు మండలం గునపాడు గ్రామంలో నిర్వహించిన "ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌తో కలిసి గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి కొన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించారు. మిగిలిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా పాలనపై విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



-మొదటిపేజీ తరువాయి

సొంతగా ఉత్పత్తి చేసుకోవాలి.

వసతిగృహాల నుంచి వచ్చే ఆహార వ్యర్థాలను, చెట్ల ఆకులను ఎరువుగా మార్చాలి. వంటలకు పీఎన్జీ గ్యాస్, ఎలక్ట్రిక్ స్టవ్‌లను వినియోగించాలి. నెట్ జీరో విధానం అమలు చేయడానికి అధ్యాపకులతో ఒక కమిటీ వేయాలి. పర్యావరణానికి సంబంధించి విద్యార్థులకు ఏయూ క్యాంపస్ ఓ నాలెడ్జ్ హబ్‌గా తయారవ్వాలి. ప్రపంచంలోని టాప్ నాలెడ్జ్ వర్సిటీల సరసన ఏయూ నిలవాలి. క్యాంపస్‌లో ఎలక్ట్రిక్ సైకిళ్లు అందుబాటులోకి తీసుకురావాలి. ప్రతి విద్యార్థి ఈ కార్యాచరణలో భాగస్వామి కావాలి. అందరూ వీలైనంత వరకు సైకిల్ తొక్కాలి. ఫొటోల కోసం కాకుండా దాన్నో అలవాటుగా మార్చుకోవాలి. విశాఖలో సైకిల్ పాత్‌లు వీలైనన్ని ఏర్పాటు చేస్తాం. విశాఖ పోర్టు నుంచి ప్రతిచోట పచ్చదనం పెంపునకు కృషి చేస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### రివర్స్‌లో క్యాప్ ధరించి.. సైకిల్ సవారీ!

వర్సిటీలో మొక్క నాటిన అనంతరం.. ఏయూ మైదానం నుంచి బీచ్‌రోడ్డు మీదుగా నోవోటెల్ హోటల్‌కు వరకు చంద్రబాబు సైకిల్ తొక్కారు. ఐదున్నర కి.మీ.దూరాన్ని కేవలం 21 నిమిషాల 18సెకండ్లలో చేరుకున్నారు. సీఎం సైకిల్ ఎక్కగానే క్యాప్‌ను తలపై రివర్స్‌లో స్టైల్‌గా ధరించారు. కొంతదూరం వెళ్లాక మళ్లీ క్యాప్‌ను సరిచేసుకున్నారు. ఉదయం 11.10 గంటలకు సైకిల్ తొక్కడం ప్రారంభించారు. అప్పటికే 37 డిగ్రీల సెల్సియస్‌తో తీవ్ర ఉక్కపోత ఉంది. మండుటెండను లెక్కచేయకుండా, ప్రజలకు ఒక చేత్తో అభివాదం చేస్తూ ఉత్సాహంగా ముందుకు కదిలారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేలు, అధికారులు కూడా సైకిళ్లు తొక్కారు.

### సీట్లు ఇచ్చేటప్పుడు ఎన్ని మొక్కలు నాటారో అడగాలి!

ఏయూలో సీఎం మొక్క నాటే సమయంలో సమీపంలోని విశాఖ నగర ఎమ్మెల్యేలను మట్టి వేయాల్సిందిగా కోరారు. ఈ సమయంలో చంద్రబాబు మాట్లాడుతూ.. 'ఈసారి సీట్లు ఇచ్చేటప్పుడు ఎన్ని మొక్కలు నాటారో అడగాలి. మొక్కలు పెంచితేనే సీట్లు' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. మొక్క నాటే కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

### తిరుగు ప్రయాణమూ సైకిల్ పైనే..

సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై జరిగిన జాతీయ సదస్సులో పాల్గొన్న అనంతరం సీఎం చంద్రబాబు తిరిగి హెలిప్యాడ్‌కు చేరుకునేందుకు సైకిల్‌పైనే వెళ్లారు. నోవోటెల్ హోటల్ నుంచి ఏయూ వరకు మళ్లీ సైకిల్ తొక్కారు. బీచ్ రోడ్డులో జరిగిన ఈ సైకిల్ ర్యాలీలో నేవీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ట్రాఫిక్ సిబ్బందికి సీఎం కొన్ని సైకిళ్లు అందజేశారు. ఆరోగ్యానికి, పర్యావరణానికి సైకిల్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఇంట్లోనూ సైకిల్ ఉండాలని సూచించారు. 'విశాఖకు డేటా సెంటర్లు వస్తుంటే కొందరు ఓర్చుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో అనేక అవకాశాలకు విశాఖ కేంద్రం అవుతుంది. ముమ్ముందు అన్ని దేశాల నుంచి ప్రజలు నేర్చుకునేందుకు, పనిచేసేందుకు విశాఖ వస్తారు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## పోలవరానికి మహానది జలాలు!



-మొదటిపేజీ తరువాయి

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీకి అనుసంధాన ప్రతిపాదన ఉండేది. దీంతో రాష్ట్రానికి ప్రయోజనం లేదు. జాతీయ జల అభివృద్ధి సంస్థ శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశం మహానది-గోదావరి అనుసంధాన ప్రవాహ మార్గం మార్పునకు అంగీకరించింది. మహానది నుంచి పోలవరం వరకు అనుసంధానానికి, ప్రవాహ మార్గం మార్పునకు సానుకూలంగా స్పందించింది. అంతర్రాష్ట్ర జలవనరుల నిపుణులు అధ్యయనం మేరకు.. ఒడిశా దాటిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఏయే మార్గాల్లో మహానది జలాలు గోదావరికి తరలిస్తే ఉత్తమమో పరిశీలించి ఈ ప్రతిపాదనను సిద్ధం చేశారు. దీనివల్ల ఏ రాష్ట్రానికీ నష్టం లేదు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మహానది అనుసంధాన ప్రవాహ మార్గం మళ్లించుకుంటారు.

### మహానది నుంచి హిరమండలం జలాశయానికి...

అనుసంధానంలో భాగంగా మహానది జలాలు ఒడిశా దాటాక మహేంద్రతనయలోకి వదులుతారు. మహేంద్రతనయ.. వంశధార నదిలో కలుస్తుంది. ఇక్కడి నుంచి రాష్ట్ర జలవనరుల నిపుణులు తయారు చేసిన మార్గంలో సాగుతుంది. మహేంద్రతనయ ఉపనది.. వంశధారపై ఉన్న గొట్టా బ్యారేజీకి 50 నుంచి 60 కి.మీ. ఎగువన ఉంది. ఇందులో మహానది-పోలవరం అనుసంధాన జలాలు పోయడం వల్ల నదిలోనే ప్రవాహం ఉంటుంది. కొత్తగా కాలువ తవ్వాల్సిన అవసరం ఉండదు. వంశధార నదిలో కలిసిన జలాలు గొట్టా బ్యారేజీ నుంచి హిరమండలానికి తరలిస్తారు. ఇప్పటికే గొట్టా బ్యారేజీ వద్ద హిరమండలం ఎత్తిపోతల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అవసరమైతే మరిన్ని పంపులు పెంచుతారు. హిరమండలం జలాశయం నుంచి మడ్డు వలస మీదుగా తారక రామ తీర్థ సాగర్ ప్రాజెక్టుకు తరలిస్తారు.

తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు నుంచి ఏలేరు జలాశయానికి చేరుస్తారు. మొత్తానికి కొన్నిచోట్ల ఎత్తిపోసి, కొన్ని టన్నెళ్లు నిర్మించి.. ఆనక ఏలేరు రిజర్వాయర్ మీదుగా పోలవరం రిజర్వాయర్‌కు మహానది జలాలు చేరుకుంటాయి.

### పోలవరం నుంచి కావేరికి...

ప్రస్తుతం జాతీయ జల అభివృద్ధి సంస్థ గోదావరి-కావేరి అనుసంధానం ప్రతిపాదిస్తోంది. మహానది నుంచి గోదావరి అనుసంధానం అయ్యే వరకు ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోలేని 147 టీఎంసీల జలాలు కావేరికి అనుసంధానించాలని ప్రతిపాదన ఉంది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలకు ఇందులో నీళ్లు పంచుతారు. అయితే తాజాగా కేంద్ర జలసంఘం కొత్త ప్రతిపాదన తెరపైకి తీసుకొచ్చింది. అందులో భాగంగా పోలవరం నుంచి నల్లమలసాగర్, బనకచర్ల, సోమశిల మీదుగా కావేరి అనుసంధాన ప్రతిపాదన కొత్తగా తెరపైకి వచ్చింది. తెలంగాణలో సమ్మక్క సాగర్ నుంచి నాగార్జునసాగర్ సమీపం వరకు మళ్లింపు చేపడుతూనే పోలవరం నుంచి కావేరి మళ్లింపు చేపట్టాలనేది ఒక యోచన. దీనికి తుదిరూపు ఇచ్చే కసరత్తు అంతర్గతంగా సాగుతోంది. జాతీయ జల అభివృద్ధి సంస్థ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం చీఫ్ ఇంజినీరు సుగుణాకరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు రాధాకృష్ణ, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని ఎద్దేవా చేసే నిరాశావాదులు గతంలో దేశాన్ని ఇతరులపై ఆధారపడేలా చేశారని మండిపడ్డారు. అలాగే, రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గత 12 ఏళ్లుగా కాంగ్రెస్? గందరగోళం, అనిశ్చితిని సృష్టిస్తూ అవకాశాల కోసం ప్రయత్నిస్తోందని, కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్? ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. శుక్రవారం గుజరాత్?లోని సూరత్?లో? పర్యటించిన మోదీ పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఈ మేరకు మాట్లాడారు. "ఇటీవల హిమాచల్‌లో కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. హిమాచల్?లో కాంగ్రెస్ దుష్పరిపాలనను ప్రజలు తిరస్కరించారు. అంతకుముందు, హరియాణాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. అలాగే పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశాన్ని పంపారు. అరాచకం మధ్య అవకాశాల కోసం వెతికే కాంగ్రెస్ రాజకీయాలు ఇక సాగవు." అలాగే కర్ణాటకలోని రాజకీయ పరిస్థితులపై ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్? ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, అందుకే ఆ పార్టీ అక్కడ తమ ముఖ్యమంత్రిని మార్చాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం దేశాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని మోదీ అన్నారు. అందుకే దేశ ప్రజలు బీజేపీపై, దాని అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసం ఉంచుతూ, పదేపదే బీజేపీని గెలిపిస్తున్నారని పేర్కొన్నారు. "నేను ఇటీవల ఐదు దేశాల్లో పర్యటించాను. అక్కడ కూడా చర్చంతా బంగాల్ గురించే. బంగాల్, అసోం, పుదుచ్చేరిల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, ఎన్?డీఏలు భారీ మెజారిటీని సాధించాయి. ప్రజల మా ప్రభుత్వంపై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించారు" అని మోదీ పేర్కొన్నారు.



**ప్రపంచం సవాళ్లను భారత్ దీటుగా ఎదుర్కొంది!**

మరోవైపు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సంక్షోభం గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరా వ్యవస్థకు ఇంధన స్వయం సమృద్ధి ఎంత కీలకమో ప్రస్తుత ప్రపంచ సంక్షోభం చూపిస్తోందని మోదీ అన్నారు. అయితే, 2014 నుంచి దేశం తన సామర్థ్యాన్ని ఎలా పెంచుకుందో వివరించారు.

"ప్రపంచం సవాళ్ల దశ గుండా వెళుతోంది. ఈ దశాబ్దం ప్రపంచానికి విపత్తుల దశాబ్దంగా మారుతోందని నేను కొంతకాలం క్రితం చెప్పాను. మొదట, కోవిడ్ వల్ల భారీ సంక్షోభం ఏర్పడింది. ఆ తర్వాత పలుచోట్ల యుద్ధాలు చెలరేగాయి, తీవ్రమైన ఇంధన సంక్షోభం యావత్ ప్రపంచాన్ని అస్తవ్యస్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. గ్యాస్ సరఫరా గొలుసులు కుప్పకూలుతున్నాయి. అయితే, ఈ ప్రపంచవ్యాప్త ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, భారత్? స్థిరంగా, బలంగా నిల్చుంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి చమురు, గ్యాస్ సరఫరాలను సమకూర్చుకున్నాం. మరోవైపు పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను చారిత్రాత్మక స్థాయికి పెంచాం. ఈ నిలకడకు దేశ ప్రజల సమష్టి సంకల్పమే కారణం. ప్రతికూలతను ఎదుర్కోవడం దేశం ఎప్పుడో అధిగమించింది. ఇక్కడి పౌరులు కలలు, సంకల్పంతో నిండి ఉన్నారు. అయితే, వారి సంకల్పాన్ని వాస్తవంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశం సమష్టి సంకల్పం దృఢంగా ఉన్నప్పుడే అది ఏ లక్ష్యాన్నైనా సాధించగలదు" అని మోదీ స్పష్టం చేశారు.

# గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

గిల్గిత్-బాల్టిస్థాన్ అసెంబ్లీకి సాధారణ ఎన్నికలు నిర్వహించాలని పాక్ నిర్ణయించడంపై భారత్? తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అది భారతదేశ భూభాగమని, దానిని పాక్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించిందని పేర్కొంది. పాక్ చేస్తున్న ఇటువంటి ప్రయత్నాలు తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలు, రాజకీయ అణచివేత, ఆర్థిక దోపిడీ, స్వేచ్ఛను హరించడం లాంటివి ఆ దేశ అంతర్లీన ప్రాథమిక సమస్యలను దాచలేవని భారత్ తేల్చిచెప్పింది.

"పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించిన భారత భూభాగమైన గిల్గిత్-బాల్టిస్థాన్‌లో జూన్ 7న సాధారణ ఎన్నికలు నిర్వహించాలని తలపెట్టింది. దీనిపై భారత ప్రభుత్వం పాకిస్థాన్?కు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది."

"1947లో జమ్మూకశ్మీర్ భారతదేశంలో పూర్తిగా, చట్టబద్ధంగా విలీనం అయ్యింది. దీనితో గిల్గిత్-బాల్టిస్థాన్‌తో సహా జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలన్నీ భారతదేశంలో అంతర్భాగం అయ్యాయి. ఇవి భారత్‌తో విడదీయలేని భాగాలు" అని ఎంఈఏ పునరుద్ఘాటించింది. పాకిస్థాన్ చట్టవిరుద్ధ ఆక్రమణలో ఉన్న ప్రాంతాల్లో భౌతిక మార్పులు తీసుకురావడానికి చేసే ప్రయత్నాలు అన్నింటినీ భారత్? వ్యతిరేకిస్తుందని స్పష్టం చేసింది. కనుక పాకిస్థాన్ ఆ ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది.

**అది సరైన నిర్ణయమే!**

సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని



భారత్ మరోసారి సమర్థించుకుంది. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఈ ఒప్పందం సస్పెన్షన్?లోనే ఉంటుందని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్? మీడియా బ్రీఫింగ్?లో తెలిపారు. 2025 ఏప్రిల్?లో జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత 1960లో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, ఇది ఇకపైనా కొనసాగుతుందని అన్నారు. '26 మంది భారత పౌరుల ప్రాణాలు తీసినందుకు నిరసనగా, ఉగ్రవాద మౌలిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 2025 మే నెలలో భారత్? ఆపరేషన్? సిందూర్? పేరిట సైనిక చర్య ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే సింధు జలాల ఒప్పందాన్ని హోల్డ్?లో పెట్టాలనే నిర్ణయాన్ని భారత్ తీసుకుంది. సరిహద్దులో ఉగ్రవాద కార్యకలాపాలకు పాక్? ఇస్తున్న మద్దతును పూర్తిగా నిలిపివేసేవరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ చేయమని' ఆయన నొక్కి చెప్పారు. ఇక చీనాబ్?, బియాస్ నదులపై భారత్ నిర్మిస్తున్న జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాక్ ఇటీవల చేసిన విమర్శలను రణధీర్ జైస్వాల్ తోసిపుచ్చారు. తుర్కియే విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, భారత్? అంతర్జాతీయ సంబంధాలు, చర్చలు దాని సొంత విదేశాంగ విధాన ప్రయోజనాల ఆధారంగా కొనసాగుతాయని జైస్వాల్? స్పష్టం చేశారు. ఇతర దేశాలు పాకిస్థాన్?తో సంబంధాలు కొనసాగించడంపై వస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి అత్యంత ప్రధానమైనది అని ఆయన అన్నారు. కాగా, సింధు జలాల ఒప్పందం నిలిపివేత ప్రత్యక్ష ప్రభావం జమ్మూకశ్మీర్?లోని రాంబన్ జిల్లాలో ఉన్న బగ్లిహార్ డ్యామ్? వద్ద స్పష్టంగా కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేసి ఏడాదికిపైగా గడుస్తున్నా, ఈ డ్యామ్ గేట్లు ఇంకా మూసే ఉన్నాయి. ఈ ప్రాంతంలో భారత్? నీటి నిర్వహణ, జలవిద్యుత్? వ్యూహంలో వచ్చిన మార్పులను ఇది ఎత్తి చూపుతోంది. కాగా ఈ ఒప్పందంపై జరుగుతున్న చట్టపరమైన వివాదాలను కూడా విదేశాంగ శాఖ ప్రస్తావించింది. మాగ్జిమమ్? పాండేజ్?, ఒప్పంద విరమణపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్? 2026 మే 15న ఇచ్చిన తీర్పును భారత్? తిరస్కరించింది. తాము ఆ కోర్టును ఎప్పుడూ గుర్తించలేదని, దాని విధానాలు, నిర్ణయాలు ఏవీ చెల్లవని తేల్చిచెప్పింది. ఈ విధంగా భారత్? తన కఠినమైన దౌత్య, వ్యూహాత్మక వైఖరిని స్పష్టం చేస్తోంది.

# భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

ప్రముఖ టెక్నాలజీ కంపెనీ 'ఎయిర్‌ట్రంక్' భారతదేశంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం తెలిపారు. ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సీఈఓ రాబిన్? ఖుదాతో సమావేశమైన తర్వాత మోదీ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌లో 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లను అభివృద్ధి చేసే వ్యూహాన్ని, పెట్టుబడి ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.

"భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి అద్భుతమైన వేగంతో దూసుకుపోతోంది. ఎయిర్‌ట్రంక్ సంస్థ మన దేశంలో దాదాపు 30 బిలియన్ డాలర్లు (రూ.3 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా 5 గిగా వాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్?ను అభివృద్ధి చేయనుంది. భారత్ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టిన అతిపెద్ద పెట్టుబడుల్లో ఇది ఒకటి."

ఇలాంటి పెట్టుబడులు క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో ప్రపంచ కేంద్రంగా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయని మోదీ అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఇవి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని, సప్లై చైన్‌కు మద్దతునిస్తాయని, ఆవిష్కరణల ఆధారిత వృద్ధిని వేగవంతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు, దీని ద్వారా ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు ఎక్కువగా భారత్‌లోనే రూపుదిద్దుకుంటోందనే విషయం అవుతోందని అన్నారు.

**హైస్కేల్ డేటా సెంటర్**

ఎయిర్‌ట్రంక్ అనేది ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతంలో క్లౌడ్, కంటెంట్, పెద్ద ఎంటర్‌ప్రైజ్ కస్టమర్ల కోసం ప్లాట్‌ఫారమ్‌లు సృష్టించే ఒక హైపర్‌స్కేల్ డేటా సెంటర్. ఈ సంస్థ సీఈఓ రాబిన్ ఖుదా మాట్లాడుతూ, 'భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ప్రధాని మోదీకి ఉన్న దూరదృష్టి, సాంకేతిక పెట్టుబడులకు ప్రపంచంలోనే అత్యంత



ఆకర్షణీయమైన గమ్యస్థానాల్లో ఒకటిగా ఇండియాను నిలబెట్టింది' అని అన్నారు. "గ్లోబల్ ఏఐ పవర్?హౌస్?గా ఎదగడానికి అవసరమైన ఆశయం, పరిధి, ప్రతిభ భారత్?కు ఉన్నాయి. ఈ విజన్?కు మద్దతుగా నిలవడానికి ఎయిర్?ట్రంక్? ఎంతో ఉత్సాహంగా ఉంది" అని ఆయన అన్నారు.

**భారత్‌లో అతిపెద్ద పెట్టుబడిదారు!**

భారతదేశంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారుల్లో ఒకటైన బ్లాక్?స్టోన్?, కెనడా పెన్షన్ ప్లాన్? ఇన్వెస్ట్?మెంట్? బోర్డుల మద్దతు ఎయిర్?ట్రంక్?కు ఉంది. ఎయిర్?ట్రంక్ తాజాగా ప్రకటించిన పెట్టుబడి, ప్రస్తుతం మన దేశం పరిశీలనలో ఉన్న అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాల కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. ఇది క్లౌడ్?, ఏఐ రంగాల్లో మరింత వృద్ధికి తోడ్పడుతుంది. "భారత్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని మరింత వృద్ధి చేసేందుకు వీలుగా 2030 నాటికి రూ.3 లక్షల కోట్లు కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టాలని ఎయిర్?ట్రంక్ యోచిస్తోంది. ఎయిర్?ట్రంక్ ప్రపంచ వృద్ధి వ్యూహంలో దీన్ని ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తోంది. అంతేకాదు కంపెనీకి చెందిన అత్యంత ప్రధానమైన దీర్ఘకాలిక పెట్టుబడి మార్కెట్లలో ఒకటిగా భారత్?ను చూస్తోంది" అని ఎయిర్?ట్రంక్ తన ప్రకటనలో తెలిపింది. ఈ కంపెనీ అనేక రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తుంది. అలాగే దేశీయంగా ఉపాధిని, టెక్నాలజీ ఎకో సిస్టమ్‌ను వృద్ధిని పెంపొందిస్తుంది.

ఈ ఏడాది ఏప్రిల్‌లో లూమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను కొనుగోలు చేసి, ఎయిర్‌ట్రంక్ భారత్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. దీని ద్వారా ముంబయి, చెన్నై, హైదరాబాద్‌ల్లో 600 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్‌లు, క్యాంపస్?లు అభివృద్ధి చేస్తుంది, నిర్వహిస్తుంది కూడా. కాగా, 2015లో స్థాపించబడిన ఎయిర్‌ట్రంక్, 2017లో ఆస్ట్రేలియాలోనే మొదటి, అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్?ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత వేగంగా విస్తరించడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతంలో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ప్లాట్‌ఫారమ్‌లను విజయవంతంగా నిర్వహిస్తోంది.

## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

బంగాల్, త్రిపుర, బిహార్‌లలో అక్రమ వలసల కారణంగా జరుగుతున్న జనాభా మార్పులను కేంద్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో సహించబోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, భద్రతను కట్టుదిట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. శుక్రవారం త్రిపురలోని లంకాముర సరిహద్దు అవుట్‌పోస్ట్‌లో బీఎస్‌ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**'స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ చివరి దశలో ఉంది'**

సరిహద్దుల భద్రతను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్మార్ట్ బోర్డర్" ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని అమిత్ షా ప్రకటించారు. ఈ సరికొత్త విధానాన్ని దేశవ్యాప్తంగా మొదటగా ఏడు నుంచి ఎనిమిది ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్త భద్రతా వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికత, స్థానిక పరిపాలన, సరిహద్దు కాపలాదారులు ఉంటారని పేర్కొన్నారు. అయితే, సరిహద్దు ప్రాంతాలను సందర్శించి, చర్చలు జరపాలని కేంద్ర హోం కార్యదర్శిని, బీఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్‌ను కోరారు. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకోవడమే కాకుండా, ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి దేశం నుంచి బయటకు పంపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు షా గతంలోనే పేర్కొన్నారు.

**వికసిత్ భారత్ కోసం వాటిని నిర్మూలించాల్సిందే!**

మరోవైపు, బీఎస్?ఎఫ్? సిబ్బందిని ఉద్దేశించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని ప్రాంతాలను రక్షించే బాధ్యత బీఎస్?ఎఫ్?పై ఉందని షా పేర్కొన్నారు. ప్రతి సరిహద్దు దానికంటూ ఓ ప్రత్యేకమైన సవాళ్లను కలిగి ఉంటుందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఉంటే, మరికొన్నింటిలో మానవ అక్రమ రవాణా సమస్యలు ఉంటాయని చెప్పారు. కొన్ని ప్రాంతాలు ఆయుధాల అక్రమ రవాణాను, మరికొన్నింటిలో మాదకద్రవ్యాలు, నకిలీ కరెన్సీ రవాణా కోసం డ్రోన్‌లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అయితే, 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా? మార్చాలంటే వాటిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఈ విషయంలో బీఎస్?ఎఫ్? తమవంతు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**'దేశ శ్రేయస్సు కోసం గురూజీ ఎంతో కృషి చేశారు'**

ఇదిలా ఉండగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్?ఎస్?ఎస్?) రెండో సరసంఘచాలక్ అయిన గురూజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను అమిత్? షా గుర్తుచేసుకున్నారు. "మీలో చాలా తక్కువ మంది మాత్రమే గురూజీ పేరు విని ఉంటారు. అయితే, గొప్ప పనులు సాధించినప్పటికీ, కీర్తి లేదా గుర్తింపును కోరుకోని వ్యక్తులు కొందరు ఉంటారు. పూజ్యనీయ గురూజీ అటువంటి వ్యక్తుల్లో ఒకరు. తన జీవితమంతా అపారమైన సహనం, అచంచలమైన అంకితభావం, భారతమాత పట్ల భక్తితో మెలిగారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అంకితభావం కలిగిన కార్యకర్తలను తయారు చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారు. దేశ శ్రేయస్సు, భద్రత, విద్య, ఆరోగ్యం పట్ల నిబద్ధత కలిగి ఉండి, దేశ సంస్కృతి, చరిత్ర, భాషల పట్ల గర్వపడే వ్యక్తులను ఆయన తీర్చిదిద్దారు. అలాగే ఆర్?ఎస్?ఎస్?ను తీర్చిదిద్దడంలో, దానికి సంస్థాగత రూపాన్ని ఇవ్వడంలో ఆయన కీలక పాత్ర పోషించారు" అని షా పేర్కొన్నారు. ఇక, పర్యావరణ దినోత్సవ సందర్భంగా బీఎస్?ఎఫ్? సిబ్బందితో కలిసి మొక్కలు నాటి కాసేపు వారితో ముచ్చటించారు. చెట్లను నాటే కార్యక్రమంలో భద్రతా దళాలు చూపిన చొరవను షా ప్రశంసించారు. అయితే, ఇది మన సహజ అలవాటుగా మారాలని, అది మన మనుగడకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

## పారిశ్రామిక వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం



నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) దేశవ్యాప్తంగా ఆధునిక రహదారి నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో గ్రీన్ హైవేల నిర్మాణానికి వినూత్న చర్యలు చేపట్టింది. రోడ్డు నిర్మాణం కోసం ఫ్లై యాష్ లేదా పారిశ్రామిక వ్యర్థాలను వినియోగి స్తోంది. మరో వైపు వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తోంది. జంతువుల కోసం జల వనరుల ఏర్పాటు, వాటి నివాసానికి ఆవరణలు ఏర్పాటు చేస్తోంది. ఈ విధంగా అభివృద్ధి-ప్రకృతి మధ్య సమతుల్యతను సాధించేందుకు ఎంతో కృషి చేస్తోంది.

**ఫ్లై యాష్‌తో రహదారి నిర్మాణం**

థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌ను రహదారి నిర్మాణంలో విరివిగా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల రోడ్డు దృఢంగా ఉండటమే కాకుండా, పర్యావరణ కాలుష్యం, ఖర్చులు తగ్గుతాయాని నిపుణులు చెబుతున్నారు. దాంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఛత్తీస్‌గఢ్‌లోని వివిధ ప్రాజెక్టుల్లో 21.7 మిలియన్ మెట్రిక్ టన్నుల (2.17 కోట్ల మెట్రిక్ టన్నుల) ఫ్లై యాష్‌ను వినియోగించగా, 2025-26 నాటికి ఈ సంఖ్య 6.2 మిలియన్ మెట్రిక్ టన్నులను (62 లక్షల మెట్రిక్ టన్నులు) దాటింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27), రహదారి నిర్మాణంలో ఇప్పటికే సుమారు 2 మిలియన్ మెట్రిక్ టన్నుల (20 లక్షల మెట్రిక్ టన్నుల) ఫ్లై యాష్‌ను వినియోగించారు. అదనంగా, ఉక్కు పరిశ్రమ స్లాగ్ (వ్యర్థాలు), పాత టైర్ల నుంచి లభించే రబ్బరు, బయో-బిటుమెన్ వంటి ప్రత్యామ్నాయ పదార్థాలను వినియోగిస్తున్నారు. 2024-25లో 30,477 మెట్రిక్ టన్నులు, 2025-26లో 2,691 మెట్రిక్ టన్నుల పునర్వినియోగ పదార్థాలను (రీసైకిల్డ్) ఉపయోగించడం ద్వారా 'గ్రీన్ హైవేల' నిర్మాణాన్ని మరింత ముందుకు తీసుకెళు తున్నారు.

**జల సంరక్షణకు ప్రాధాన్యం**

ఎన్‌హెచ్‌ఏఐ రోడ్ల నిర్మాణంతో పాటు, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జాతీయ రహదారుల వెంట 13 'అమృత్ సరోవరాలు' (జల వనరులు) నిర్మించింది. వర్షపు నీటి సేకరణను ప్రోత్సహించేందుకు ఒక సంవత్సరంలోనే నీటి సేకరణ గుంతల సంఖ్యను 14 నుంచి 105కు పెంచింది. నిర్మాణ పనుల సమయంలో మొక్కలకు నీళ్లు పోయడానికి తాగునీటిని వినియోగించకుండా, మురుగునీటి శుద్ధి కేంద్రాల(ఎస్‌టీపీలు) నుంచి సేకరించిన 323 కిలోలీటర్ల శుద్ధి చేసిన నీటిని వినియోగించారు.

**వన్యప్రాణుల రక్షణకు ఆధునిక సొరంగం**

ఛత్తీస్‌గఢ్‌లోని సీతానది-ఉదంతి అభయారణ్య ప్రాంతంలో సుమారు 3 కిలోమీటర్ల పొడవున అత్యాధునిక సొరంగాన్ని ఎన్?హెచ్?ఏఐ నిర్మిస్తోంది. దీని ద్వారా వాహనాల రాకపోకలు భూగర్భ మార్గంలోకి మళ్లుతాయి. తద్వారా వాహనాలు వన్యప్రాణుల సహజ ఆవాసాల వైపు వెళ్లడం తగ్గుతుంది. అలాగే శబ్ద కాలుష్యం వల్ల వన్యప్రాణులు, పక్షులు ఇబ్బందులు పడకుండా ఎన్?హెచ్?ఏఐ శబ్దాన్ని నియంత్రించే పరికరాలను ఏర్పాటు చేసింది. అదనంగా చెట్లపై నివసించే జంతువుల కోసం 'మంకీ కానోపీలు' ఏర్పాటు చేస్తోంది. అంతే కాకుండా ఏనుగులు, ఇతర వన్యప్రాణుల సంచారాన్ని సులభతరం చేయడానికి ఏనుగుల మార్గాలు, జంతువుల అండర్‌పాస్‌లు అభివృద్ధి చేయనుంది.

**తేనెటీగల కారిడార్లు, ఔషధ పార్కుల ఏర్పాటు**

రహదారుల పక్కన "తేనెటీగల కారిడార్లను" అభివృద్ధి చేసే ప్రణాళికపై ఎన్?హెచ్?ఏఐ పనిచేస్తోంది. ఈ చొరవ తేనెటీగల సంఖ్యను పెంచడం, రైతుల పంటలలో సహజ పరాగ సంపర్కాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల దిగుబడి పెరిగే అవకాశం కూడా ఉంది. అంతేకాకుండా, ఖాళీగా, బీడుగా ఉన్న భూములలో ఔషధ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. వీటిలో వేప, తులసి, కలబంద, ఉసిరి వంటి ఔషధ మొక్కలను నాటుతారు. "ఏక్ పెడ్ మా కే నామ్ 2.0" (తల్లి పేరు మీద ఒక చెట్టు 2.0) ప్రచారం కింద, గత సంవత్సరం ఛత్తీస్‌గఢ్‌లో జాతీయ రహదారుల వెంట, రోడ్డు డివైడర్లపై 250,000 పైగా మొక్కలు నాటారు. ఈ చొరవ హరిత రహదారుల అభివృద్ధికి కొత్త ఊపునిచ్చింది.

swarna sagaram_Swarna sagaram.qxd 6/5/2026 10:24 PM Page 1



తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# మొక్కలు నాటిన జనసేన పార్టీ





**వెంకటాచలం స్వర్ణ సాగరం జూన్ 5**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తుకూరులో అన్న క్యాంటీన్ ప్రాంగణం నందు మొక్కలు నాటిన బొబ్బేపల్లి సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మరియు ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని ముత్తుకూరు మండలం అన్న క్యాంటీన్ ఆటో స్టాండ్ పరిసర ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగింది ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు పచ్చదనం పరిశుభ్రత మరియు పర్యావరణ పరిం క్షణలో భాగంగా పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో పెరిగిపోతున్న పొల్యూషన్ నుంచి మన భావితరాలన్నీ కాపాడుకోవాలని అటువంటి ఆలోచనతో ప్రతి ఒక్కరూ కూడా ఒక బాధ్యతగా ప్రతి కుటుంబం తన బిడ్డలతో పాటుగా ఐదు మొక్కలను నాటి వాటిల్ని సంరక్షించి సమాజానికి మేలు చేసే విధంగా పెంచాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం ఇది ప్రభుత్వ బాధ్యతే కాదు సమాజంలో మన బాధ్యత కూడా చేయి చేయి కలుపుదాం పర్యావరణాన్ని కాపాడుదాం నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవుదాం జై ఆంధ్ర , గ్రీన్ ఆంధ్ర నినాదంతో అందరం కలిసికట్టుగా ముందుకు వెళదాం..... ఈరోజు మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు 2.5 కోట్ల సీడ్ బాల్స్ ను తయారు చేసే ప్రక్రియను మొదలు పెట్టడం జరిగింది. అందులో మనం కూడా భాగస్వామ్యమై సీడ్ బాల్స్ ను తయారుచేసి మన పరిసర ప్రాంతాలలో వాటిని కూడా వేయడం వల్ల రాబోయే వర్షాకాలంలో ఇవన్నీ కూడా మొలకెత్తి వృక్షాలై మనకి స్వేచ్ఛ వాయువులను ఇస్తాయని చెప్పి మనస్ఫూర్తిగా పిలుపునిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం బోలా అశోక్,బోలా మాధవి ,పల్లాల శీను, షాహుల్, వెంకటాచల మండల కార్యదర్శి సంధూరీ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు....

# పర్యావరణ పరిరక్షణ సమిష్టి బాధ్యత





## డాక్టర్ పాబోలు సురేంద్ర కుమార్, మూత్రపిండ వ్యాధుల వైద్య నిపుణులు.

**నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 5**

కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం, డైకస్ రోడ్డు సెంటర్ లోని వియాని హోమ్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే) సందర్భంగా అవగాహన సదస్సు మరియు మొక్కలు నాటు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పి. సురేంద్ర కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతఅని, ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. యుద్ధాల వలన వెలువడిన కొన్ని రసాయనాలకు, పరిశ్రమల వల్ల కూడా పర్యావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వలాభం కోసం చెట్లు కొట్టి వేయడం వల్ల భూమికి భారం పెరిగి ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయి అన్నారు. కాలుష్యం లేని పరిశ్రమల స్థాపించాలని, తప్పనిసరి పరిస్థితి అయితే పరిశ్రమలలో కాలుష్య నివారణ యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. తొలగించిన చెట్ల స్థలంలో మళ్లీ మొక్కలు నాటాలని ఆయన సూచించారు. విద్యార్థులలో, యువతలో మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంలా ప్రారంభించాలన్నారు. చెట్లు నీడనియడమే కాకుండా పండ్లు, ఆయుర్వేదిక మందులు అందిస్తున్నాయని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. భూకంపాలు, తుఫాన్లను కూడా నిరోధించే శక్తి చెట్లకు ఉందన్నారు.గాలి, నీరు, నింగి, నేల, నిప్పు అనే పంచభూతాల వల్లే మానవ మనుగడ సాగుతుంది సెట్నెల్ మేనేజర్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందని, 2026 యొక్క అధికారిక థీమ్ ప్రకృతి ప్రేరణతో.. వాతావరణం కోసం.. మన భవిష్యత్తుకై అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులను ఎదుర్కోవడం మరియు ప్రకృతి ఆధారిత పరిష్కారాలపై ఈ థీమ్ ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు. గాలి, నీరు, నింగి, నేల, నిప్పు అనే పంచ భూతాలవల్లే మానవ మనుగడ కొనసాగుతుందని, వీటిలో ఏ ఒక్కటి లోపించిన జనజీవనం అస్తవ్యస్తమవుతుందన్నారు భూమిపై అన్ని వనరులు సమపాళ్లలో ఉంటేనే మానవాళికి మేలు జరుగుతుందన్నారు. భూతాపం పెరగడంవల్ల పర్యావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. అనంతరం వియాని హోమ్ నందు జామ, పనస, నేరేడు, నిమ్మ, మునగ మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ పి. సురేంద్ర కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ పబ్లిసిటీ ఆఫీసర్ హరికృష్ణ, జిల్లా పిఎంపి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ బాషా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు కే. సుబ్బారావు, వియాని హోమ్ మేనేజర్ జయ, పియంపి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లిలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత - 12 టన్నులు స్వాధీనం



**దేవరపల్లి స్వర్ణసాగరం**

సివిల్ సప్లై అధికారులు అక్రమంగా తరలిస్తున్న 12 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు,దేవరపల్లి వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఈ అక్రమ రవాణా బయటపడింది,ఏలూరు నుంచి కాకినాడకు ఐసర్ వ్యాన్‌లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు,వ్యాన్‌లో సుమారు 12 టన్నుల బియ్యం బస్తాలు ఉన్నాయి, పక్కా సమాచారంతో దాడి చేసిన అధికారులు వ్యాన్‌ను అడ్డుకుని తనిఖీ చేయగా అక్రమం వెలుగు చూసింది,వ్యాన్ సీజ్, కేసు నమోదు వెంటనే అధికారులు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని,ఐసర్ వ్యాన్‌ను సీజ్ చేశారు,ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు, అక్రమ రేషన్ బియ్యం తరలింపు వెనుక ఎవరున్నారనే కోణంలో విచారణ చేస్తున్నారు,ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# "ప్రతిభకు ప్రోత్సాహం"



**బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం జూన్ 5**

. విద్యార్థుల లోని . ప్రతిభను ప్రోత్సహించి వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేసిన గోపాలకృష్ణయ్య స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపిన . బుచ్చిమండల విద్యాశాఖ అధికారి వెంకటరత్నం. ఈరోజు పాఠశాలలో జరిగిన విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గత సంవత్సరములో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులకు కావలసిన విద్యాసామగ్రిని ఈరోజు అందజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి,. మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా. గోపాలకృష్ణయ్య స్కూల్ బుచ్చిరెడ్డిపాలెంలో మంచి నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తల్లిదండ్రులు ఇలాంటి పాఠశాలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపస్మా జిల్లా ట్రెజరర్ కృష్ణారావు మాట్లాడుతూ కరస్పాండెంట్ శ్రీధర్ తన పాఠశాలతో పాటుగా జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల కోసం పాటుపడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు 47 .600 రూపాయల విలువచేసే. విద్యా సామాగ్రిని అందజేశామని. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ రవికుమార్ గండికోట సుధీర్ గంజం పెంచల ప్రసాద్ పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. మెరిట్ విద్యార్థుల తో పాటు పదిమంది పేద విద్యార్థులకు కూడా పుస్తకాలు మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలను కూడా అందజేశారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు

## పూతలపట్టు నిరసనలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్

**స్వర్ణ సాగరం పూతలపట్టు 05**





పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండల కేంద్రంలో వైయస్సార్సీపి ఆధ్వర్యంలో శాంతి యుత నిరసన ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు అమలులో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో కొత్త పెన్షన్లు మంజూరు చేయడం సంక్షేమ పథకాలు అమలులో నిర్లక్ష్యం వహించడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైందన్నారు. కరెంటు, పెట్రోలు, నిత్యవసర వస్తువులు ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రజలపై భారం పెరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. విద్యారంగంలో తల్లికి వందనం లో కోతలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు నాడు నేడు పనులు నిలిపివేయడం వంటి కారణాలతో ప్రభుత్వం విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, తలపులపల్లి బాబు రెడ్డి, సుధాకర్ రెడ్డి, జై చంద్ర రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూముల మార్కెట్ విలువల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

## రాష్ట రియల్ ఎస్టేట్ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూన్/ 05**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన భూముల మార్కెట్ విలువలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువలు,చార్జీలను పెంచిందని, తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాటిని మరింత పెంచడం వల్ల సామాన్య ప్రజలపై అదనపు భారం పడే ప్రమాదం ఉందని అన్నారు. మార్కెట్ విలువల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతింటుందని పేర్కొన్నారు.భూముల మార్కెట్ విలువలు పెరగడం వల్ల భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) వంటి అంశాలకు ప్రజలు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని చెప్పారు. దీంతో సామాన్యులు సొంత ఇల్లు నిర్మించుకోవడం కూడా కష్టసాధ్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న మార్కెట్ విలువలను కొనసాగించాలని, ఒకవేళ మార్కెట్ విలువలు పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీని 3 శాతానికి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎల్ఆర్ఎస్ విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన అన్నారు. గతంలో ఆన్‌లైన్ ద్వారా రూ.10 వేల ఫీజు చెల్లించిన వారి దరఖాస్తులను మున్సిపల్ అధికారులు పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 142 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కేవలం పది కార్యాలయాలకే సొంత భవనాలు ఉన్నాయని, మిగతావి అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. వాటిలో చాలా భవనాలు శిథిలావస్థలో ఉన్నందున ప్రభుత్వం కొత్త భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. అలాగే సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.సూర్యాపేటలోని కృష్ణ కాలనీలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణం కోసం సుమారు 20 సంవత్సరాల క్రితమే ఎనిమిది గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఆ స్థలంలో సొంత భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని,కొత్త సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# 14 మంది తహశీల్దార్లు కు పదోన్నతి బదిలీలు

## కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



**స్వర్ణ సాగరం పూతలపట్టు 05**

చిత్తూరు జిల్లాలో రెవెన్యూ శాఖలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు 14 మంది డిప్యూటీ తహసీల్దార్లను తహసీల్దార్లుగా పదోన్నతి ద్వారా నియమించి వివిధ మండలాలు, కార్యాలయాలకు బదిలీ చేశారు.కలెక్టర్ కార్యాలయంలో ఏఓఎల్ఆర్ విభాగంలో అడ్‌హాక్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎం. రాజేంద్రను అదే కార్యాలయంలో తహసీల్దార్, ఏఓఎల్ఆర్‌గా నియమించారు. పూతలపట్టు మండలంలో అడ్‌హాక్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న కె. రమేష్ బాబును పెద్దపంజాణి తహసీల్దార్‌గా, పులిచెర్లలో పనిచేస్తున్న ఆర్. జయశీమను పులిచెర్ల తహసీల్దార్‌గా, గుడిపాల మండలంలో పనిచేస్తున్న పి. శ్రీనివాసులను గుడిపాల తహసీల్దార్‌గా, కార్వేటినగరంలో పనిచేస్తున్న కె. నాగరాజును కార్వేటినగరం తహసీల్దార్‌గా నియమించారు.ఎస్.ఆర్.పురంలో అడ్‌హాక్ తహసీల్దార్‌గా, గంగవరం మండలంలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న పి. రేఖను ఎస్.ఆర్.పురం తహసీల్దార్‌గా నియమించారు. జిల్లా సరఫరాల అధికారి కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న షేక్ ఖాజా వలిని బైరెడ్డిపల్లి తహసీల్దార్‌గా, రామకుప్పంలో అడ్‌హాక్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న బి. కోవెల్స్‌ను రామకుప్పం తహసీల్దార్‌గా నియమించారు.చిత్తూరు రూరల్‌లో డిప్యుటేషన్‌పై తహసీల్దార్‌గా పనిచేస్తున్న బి. కల్యాణిని కలెక్టర్ కార్యాలయంలో భూ విభాగం తహసీల్దార్-సూపరింటెండెంట్‌గా నియమించారు. యాదమరిలో అడ్‌హాక్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న జి. పార్థసారథిని యాదమరి తహసీల్దార్‌గా కొనసాగించారు.అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం భూ విభాగంలో సూపరింటెండెంట్/తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎం.డి. రోషినా హుస్సేన్‌ను నగరి ఆర్డీఓ కార్యాలయంలో తహసీల్దార్-డీఏఓగా నియమించారు. తిరుపతి జిల్లా సరఫరాల అధికారి కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఏ. రామకృష్ణను పూతలపట్టు తహసీల్దార్‌గా, ఎల్. ధనుజను పెనుమూరు తహసీల్దార్‌గా నియమించారు. నంద్యాల జిల్లా నుంచి కేటాయింపుపై వచ్చిన ఎం. సోమశేఖర్‌ను కుప్పం ఆర్డీఓ కార్యాలయంలో తహసీల్దార్-డీఏఓగా నియమించారు.ఈ నియామకాలు హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పులకు లోబడి ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు. ఈ బదిలీలతో జిల్లాలో ఖాళీగా ఉన్న తహసీల్దార్ పోస్టులు భర్తీ కావడంతో రెవెన్యూ పరిపాలన మరింత బలోపేతం కానుందని అధికారులు భావిస్తున్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 6/5/2026 10:24 PM Page 2



# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 05

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరి పట్టణంలోని నందిత శ్రీ నివేదిత శ్రీ డెవలపర్స్ లేఔట్ నందు నూతనంగా నిర్మిస్తున్న సబ్ రిజిస్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో కనిగిరి శాసనసభ్యులు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్ల పర్యవేక్షణ



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 5

కనిగిరిలో అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులతో అయన సమీక్ష నిర్వహించారు.

## విద్యుత్ బిల్లుల వసూళ్ల కేంద్రం ప్రారంభం

విద్యుత్ బిల్లు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఈ నరసింహులు



స్వర్ణ సాగరం పూతలపట్టు 05

పూతలపట్టు మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ బిల్లులు కట్టేందుకు సరైన కార్యాలయం లేక విద్యుత్ వినియో గదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో విద్యుత్ బిల్లు కార్యాలయాన్ని ప్రారంభించడం విద్యుత్ వినియోగదారులకు శు భ ప్రదమనే ఏ ఈ తెలిపారు ఈ కార్యక్రమంలో లైన్మెన్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర--2047 సాధనకు పీడీవోలే కీలకం

అంజిమేడులో క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం...



స్వర్ణ సాగరం ఎర్పేడు:

స్వర్ణాంధ్ర--2047 లక్ష్యసాధనలో గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులు (పీడీవోలు) కీలక పాత్ర పోషించాలని అధికారులు పిలుపునిచ్చారు. రాయలసీమలోని అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, కడప, తిరుపతి జిల్లాలకు చెందిన 145 మంది పీడీవోలు గురువారం ఎర్పేడు మండలంలోని అంజిమేడు గ్రామపంచాయతీలో నిర్వహించిన క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.అంజిమేడు పీడీవో గోవిందు ఆధ్వర్యంలో అధికారులు నాలుగు బృందాలుగా విడిపోయి గ్రామంలోని రక్షిత తాగునీటి సరఫరా వ్యవస్థ, ప్రతి ఇంటికి నీటి సరఫరా, నీటి సంరక్షణ పద్ధతులు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అలాగే లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు, డిజిటల్ అనుమతి విధానాలు, టీఎల్పీ, ఎఫ్ఎల్పీ, ఎల్డీసీసీ విధానాలపై అవగాహన పొందారు.భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన జీవన వాతావరణం కల్పించడమే గ్రామపంచాయతీల లక్ష్యమని అధికారులు తెలిపారు. ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి గ్రామస్థాయిలో పీడీవోలు సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సీనియర్ ఫ్యాకల్టీ సభ్యుడు మధుసూదన్ పేర్కొన్నారు.కార్యక్రమాన్ని ఎర్పేడు డిప్యూటీ ఎంపీడీవో రమణ ఆధ్వర్యంలో నిర్వహించగా, శ్రీకాళహస్తి విస్తరణ శిక్షణ కేంద్రం కోర్స్ డైరెక్టర్లు సరళ, మధుసూదన్ పర్యవేక్షించారు. కార్యక్రమానికి సహకరించిన అధికారులకు ప్రిన్సిపాల్ విద్యారమ కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# కనిగిరిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి కాంశ్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి పకడ్బందీ ముందస్తు భద్రతా ఏర్పాట్లు







మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారు.

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 05

కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ నందు తేదీ 06.06.2026న జరగనున్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి కాంశ్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ చిరాగ్ పాశ్వాన్ గారితో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారితో పాటు కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం అక్కడ ప్రదేశాన్ని సందర్శించి ముందస్తు భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.విగ్రహ ఆవిష్కరణ ప్రదేశము, వేదిక పరిసరాలు, వీఐపీ రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల ప్రవేశ మరియు నిష్క్రమణ ద్వారాలు, ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు తదితర అంశాలను జిల్లా ఎస్పీ గారు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి ఎక్కువ ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీఐపీల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రజల భద్రత మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమ ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు, బందోబస్తు, అనుమానాస్పద వ్యక్తులు మరియు



వస్తువులపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించి, ట్రాఫిక్ మరియు భద్రతా సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు, కనిగిరి ఇంచార్జి డిఎస్పీ పి.శ్రీధర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కనిగిరి సీఐ యు.శ్రీనివాసులు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకమే మార్గం

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూన్/ 05

చెట్లను విరివిగా నాటి సంరక్షిస్తే అవి జీవకోటికి ప్రాణాధారంగా నిలుస్తాయని హుజూర్‌నగర్ కోర్టు న్యాయ మూర్తులు పేర్కొన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప,అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విచక్షణారహితంగా చెట్లను నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిని వాతావరణంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.చెట్ల కొరత కారణంగా కాలుష్యం పెరిగి అనేక ఆరోగ్య,పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని





తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ఆవరణలో,వ్యవసాయ భూముల్లో లేదా ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.చెట్ల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా భావించి అందరూ ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,గొట్టే ప్రశాంత్, ధూళిపాల శ్రీనివాసరావు,నాగపాషా,సైదా హుస్సేన్, రమేష్, షమీనా,రామలక్ష్మారెడ్డి,పసుపులేటి వీరు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రేమజ్యోతి, న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది అనిత,సుశీల, సీనియర్, జూనియర్ న్యాయవాదులు,పారా లీగల్ వాలంటీర్లు, పోలీసులు,అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులతో జూలియన్ రాజు పుట్టినరోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన లయన్స్ క్లబ్ సభ్యులు



రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 05

రేణిగుంట విమానాశ్రయం రహదారిలోని అక్షయ క్షేత్రంలో ఉన్న దివ్యాంగుల మధ్య లయన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ అధ్యక్షుడు జూలియన్ రాజు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివ్యాంగులతో కలసి కేక్ కట్ కట్ చేశారు. అనంతరం వారికి స్నాక్స్, అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మెంబర్ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో బ్యాంకు ఉద్యోగిగా ఉంటూ పదిమంది పేదలకు సేవ చేయాలన్న సంకల్పంతో ఆషా స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఆనాటి నుంచి సేవా కార్యక్రమాలు జూలియన్ రాజు కొనసాగిస్తున్నారని అన్నారు. మండలంలో సుమారు 50 చేతి బోర్లను వేశారని గుర్తు చేశారు. నేటికీ నిత్యం పేదవారికి ఏదో ఒక్క సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారని కొనియాడారు. గిరిజన విద్యార్థుల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నిత్యం సేవచేసే జూలియన్ రాజుకి మరింత సేవ చేసే విధంగా ఆయురారోగ్యాలు భగవంతుడు ఇవ్వాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ కార్యదర్శి లయన్ కోటేశ్వరరావు, లయన్ గంగారి రమేష్, లయన్ ప్రభాకర్, లయన్ నవీన్, లయన్ ప్రభు, కుమార్, సింహ, గురు మోహన్, రేణిగుంట మాజీ సర్పంచ్ నగేషం, మండల కో ఆప్షన్ మెంబర్ హాసన్ సాహెబ్, టిడిపి నాయకుడు విద్యాసాగర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పరుశురామేశ్వర సేవలో పరిశ్రమల మంత్రి టీజీ భరత్



స్వర్ణ సాగరం ఏర్పేడు :

ఎర్పేడు మండలంలోని శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీ.జి భరత్ గురువారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆలయ చరిత్ర, విశిష్టతలను ఆలయ అధికారులు మంత్రికి వివరించారు. దర్శనం అనంతరం ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి కలిసి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ఆలయ చరిత్రను వివరించే ప్రత్యేక పుస్తకాన్ని జ్ఞాపికగా అందించారు.మంత్రి టీజీ భరత్ స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం ఆలయ అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులతో చర్చించారు.

# పల్లం జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



స్వర్ణ సాగరం ఏర్పేడు :

ఎర్పేడు మండలం పల్లం గ్రామ పంచాయతీ పరిధిలోని జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ, ఎంపీడీవో, ఏపీఓ, ఈసీ, టీఏ, ఎఫ్ఏ తదితర అధికారులు పాల్గొన్నారు. నెట్ జీరో హెల్త్ క్యాంపస్ సిబ్బంది జిల్లా కో-ఆర్డినేటర్ రాజు ఆధ్వర్యంలో హాజరయ్యారు. వారితో పాటు నలుగురు సభ్యులు, వాలంటీర్లు, ఉపాధి హామీ కూలీలు, పీడీఓ, గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని అధికారులు వివరించారు. వాతావరణ మార్పులు, కాలుష్యం వల్ల కలుగుతున్న దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన పరిసరాలను కాపాడాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు, గ్రామస్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది

# ఐ టి డి ఏ కలిసి ఆహ్వానించిన హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్



నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 5

యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నెల్లూరు కమిటీ శుక్రవారం నెల్లూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కే శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు 7 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు జయభారత్ హాస్పిటల్ లో గిరిజన బాల బాలికల ప్రతిభా అవార్డుల కార్యక్రమానికి రావలసిందిగా ఆయనను ఆహ్వానించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ను ఆహ్వానించిన వారిలో ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు పి ఎస్ వర్మ గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేటగిరి సుధాకర్ రావు కార్యదర్శి మోపూరు వెంకటేశ్వర్లు ఉన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రజల బాధ్యత








## శాసనసభ్యురాలు డా. నెలవల విజయ్ శ్రీ

**స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట జూన్ 05 :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన సూళ్లూరుపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.ఆమె మాట్లాడుతూ.అదేవిధంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో అవగాహన కనిపిస్తూ నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు సందేశం అందించిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు.పర్యావరణ పరిరక్షణ,కాలుష్య నియంత్రణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని ఆమె ఆకాంక్షించారు.ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం భవిష్యత్తును సురక్షితం చేద్దాం అని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పిలుపునిచ్చారు.

**మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం**

కేవలం మొక్కలు నాటడమే కాకుండా,వాటిని పెంచి పెద్ద చేయడంలో కూడా ప్రజల భాగస్వామ్యం అవసరమని,భవి తరాలకు స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని.సూళ్ళూరుపేట శాసనసభ్యురాలు డా.నెలవల విజయశ్రీ మరియు స్పెషల్ ఆఫీసర్ కె.దేవేంద్ర రెడ్డి పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషిని కొని ఆడిన సులూరుపేట పురుపాలక కమిషనర్ చిన్నయ్య.సూళ్ళూరుపేట పట్టణం మరియు పరిసర గ్రామాల్లో పచ్చదనంతో కళకళలాడుతూ అపురూపముగా స్వచ్ఛ సూళ్ళూరుపేటగా తీర్చిదిద్దడమే మనందరి కళ అని వ్యాఖ్యానించారు.ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటడం ద్వారా పట్టణాన్ని హరితవనంగా మార్చవచ్చని చిన్నయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యావరణాన్ని కాపాడుకోవడం అంటే ప్రకృతికి మనం ఇచ్చే కృతజ్ఞత అని,ఈ కార్యక్రమంలో కూటమి పాలకులు,కార్యకర్తలు,పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ,మున్సిపల్ అధికారులు,మెప్మ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు,సచివాలయ సిబ్బంది మరియు విద్యార్థులు సైనికుల్లా పనిచేయాలని, అప్పుడే మన పట్టణం ఆదర్శవంతంగా మారుతుందని తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

# పేదల గుడిసెల తొలగింపు.. పెద్దల అక్రమ నిర్మాణంపై మౌనం?

## ఎన్ఎస్పీ భూమి ఆక్రమణపై ఫిర్యాదులు.. స్పందించని అధికారులు

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూన్/ 05**





హుజూర్‌నగర్ సీతారాం నగర్ సమీపంలో ఉన్న ప్రభుత్వానికి చెందిన ఎన్ఎస్పీ (ఎన్ఎస్పీ) భూమిని ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదు ప్రకారం,సర్వే నంబర్ లేని ప్రభుత్వ స్థలంలో తప్పుడు పత్రాలు,ఇంటి నంబర్ ఆధారంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ స్థలం విలువ సుమారు కోటి రూపాయలకు పైగా ఉంటుందని తెలిపారు.మూడు సంవత్సరాల క్రితం ఇదే ప్రాంతంలో ఎన్ఎస్పీ కాలువ సమీపంలో పేదలు నిర్మించుకున్న గుడిసెలను తొలగించి ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారని, ప్రస్తుతం అదే ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఎన్ఎస్పీ అధికారుల నుంచి ఈ స్థలం పూర్తిగా ఎన్ఎస్పీ పరిధిలోనిదేనని, నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని సమాచారం అందినప్పటికీ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.అదేవిధంగా, నిర్మాణ స్థలం నూతన ఇన్నర్ రింగ్ రోడ్డు మలుపు వద్ద ఉండటంతో భారీ వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ ఎన్ఎస్పీ డీఈ,ఆర్ అండ్ బీ డీఈ లకు కూడా ఫిర్యాదు పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవాణ మొక్కలు నాటిన అమర రాజా

## 450కి పైగా మొక్కలు నాటిన అమర రాజా సంస్థ యాజమాన్యం

**రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 05**







అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ తన అన్ని ప్రదేశాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026ను ఘనంగా నిర్వహించింది. సుస్థిరత, వాతావరణ చర్యలు, సహజ వనరుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణ పట్ల సంస్థకు ఉన్న అచంచలమైన కట్టుబాటును ఈ సందర్భంగా మరొక్కసారి చాటిచెప్పింది. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నౌ ఫర్ క్లైమేట్ -- ప్రకృతి నుండి ప్రేరణ వాతావరణం కోసం – మన భవిష్యత్తు కోసం అనే ప్రపంచ థీమ్‌తో నిర్వహించబడింది. ఈ థీమ్ ప్రకృతి ఆధారిత పరిష్కారాల ద్వారా వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేందుకు సమిష్టి చర్యల అవసరాన్ని నొక్కిచెప్పింది. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నారాయణ్ చౌదరి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఇండస్ట్రియల్ బిజినెస్ యూనిట్ ఆపరేషన్స్ హెడ్ ఎం. శ్రీనివాసరావు, ఆటోమోటివ్ బిజినెస్ యూనిట్ ఆపరేషన్స్ హెడ్ బి. మునీశ్వర నాయుడు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తిరుపతి జోనల్ కార్యాలయానికి చెందిన సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ బి.వై. మునిప్రసాద్, సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ చి. రాజశేఖర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మనోహర్ చీలి హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం నియంత్రణ పరమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి వ్యక్తి, ప్రతి సంస్థ యొక్క సమిష్టి బాధ్యత అని వారు పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పరిశ్రమల పాత్ర అత్యంత కీలకమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా హెల్త్, సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ విభాగాధిపతి డా. సదాశివన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వాతావరణ మార్పుల ప్రభావాలను ప్రస్తావించారు. పారిశ్రామిక యుగానికి ముందు ఉన్న స్థాయిలతో పోలిస్తే భూమి ఉష్ణోగ్రత పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్ లోపు పరిమితం చేయడం అత్యంత అవసరమని తెలిపారు. సహజ వనరుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ ప్రభావాల తగ్గింపు, భావితరాల భద్రత కోసం తక్షణ చర్యలు అవసరమని ఆయన వివరించారు. కార్యక్రమంలో భాగంగా అమర రాజా చేపడుతున్న పలు సుస్థిరత కార్యక్రమాలను ప్రదర్శించారు. పునరుత్పాదక ఇంధన వినియోగం, ఇంధన సామర్థ్య మెరుగుదల, నీటి సంరక్షణ, మురుగు నీటి శుద్ధి, పునర్వినియోగం, వ్యర్థాల తగ్గింపు, పునర్వినియోగ ప్రక్రియలు, హరిత వలయాల అభివృద్ధి, కాలుష్య నివారణతో పాటు కార్బన్ ఉద్గారాల తగ్గింపునకు చేపడుతున్న చర్యలను వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా తిరుపతి జిల్లా కరకంబాడి, చిత్తూరు జిల్లా నూనెగుండ్లపల్లి ప్రాంతాల్లోని సంస్థ ప్రాంగణాల్లో విభాగాధిపతులు, ఉద్యోగులు కలిసి 450కు పైగా మొక్కలను నాటారు. ఈ మొక్కల నాటే కార్యక్రమం హరితావరణ విస్తరణ, పర్యావరణ సమతుల్యత పరిరక్షణ, సుస్థిర భవిష్యత్తు నిర్మాణానికి సంస్థ చేస్తున్న కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ వేడుకల ద్వారా అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ తన వ్యాపార కార్యకలాపాల్లో పర్యావరణ బాధ్యతను మరింత బలోపేతం చేస్తూ, వాతావరణానికి అనుకూలమైన, సుస్థిర భవిష్యత్తు నిర్మాణానికి తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించింది.

# బడ్జెట్ సమావేశాలలో హామీలకు తూట్లు





## కూటమిపాలనపై సంగం రహదారిలో వెన్నుపోటుకు రెండేళ్లు

## నిరసన సందర్భంగా మాజీ మంత్రి కాకాణి ఫైర్

**పొదలకూరు స్వర్ణ సాగరం జూన్ 5**

కూటమిపాలనలో రాష్ట్ర అసెంబ్లీలో మూడుసార్లు బడ్జెట్ ప్రతిపాదన చేసినప్పటికీ ఇచ్చిన వాగ్దానాలు ప్రవేశపెట్టకపోవడం పట్ల మాజీ మంత్రి వైఎస్ ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన్ రెడ్డి నిప్పులు చెరిగారుసంగం రోడ్డు క్రాస్ వద్ద వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో రెండవ రోజు నిరసన కార్యక్రమం చేపట్టారుఈ సందర్భంగా వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ నిర్వహిం చారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో చంద్ర బాబు ప్రభుత్వం విఫలమైనట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వాగ్దానాల ప్రతులను దగ్ధం చేశారుగతంలో సొంత మామను వెన్నుపోటు ద్వారా అధికారంలోకి వచ్చినట్లు తెలిపారుఎన్నికల ముందు ప్రకటించిన ఆరు ప్రధాన హా మీలను పూర్తిగా పక్కన పెట్టి నట్లు తెలిపారుఆడబిడ్డ నిధులు అటకెక్కినట్లు పేర్కొన్నారు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ సభలు సమావేశాలు పెట్టి ప్రజలను దగా చేశారని ఆరోపించారు.పనిలో పనిగా సోమిరెడ్డి పై విమర్శలు గుప్పించారుబహిరంగ చర్చకు రమ్మంటే అధికారులను పంపిస్తానని చెప్పడం వాస్తవాలను దాటేసేందుకే అని అన్నారుఈ నిరసనలోస్థానిక వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెళ్లి వేడుకలో పచ్చని సంకల్పం... మొక్క నాటడంతో కొత్త జీవితానికి ఆరంభం

## బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూన్/ 05**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల పరిధిలోనీ మూసి ఒడ్డు సింగారం గ్రామానికి చెందిన షేక్ జుబేర్ ఆశ వివాహ మహోత్సవ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు వివాహ బంధం తో ఒక్కటైతున్న నూతన జంట తో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మొక్క నీ నాటించండం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహ బంధానికి గుర్తుగా భవిష్యత్ తరాల కోసం ఒక మొక్క నాటడం చాలా సంతోషకరం అని నూతన వధూవరుల చేతుల మీదుగా నాటిన మొక్కప్రేమతో పాటు పర్యావరణ పరిరక్షణకు నిదర్శనం అని విరిలాగానే ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్తు తరాలకు పచ్చని బాటలు వేయాలని ఇంత మంచి కార్యక్రమంలో భాగస్తులైన్ నూతన జంటకి అభినందిస్తూ స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాం సైదులు పల్లెపంగు నాగరాజు క్రీ సతీష్ రెడ్డి తకెళ్ళ నాగార్జున షేక్ సైదా షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను నాటి ప్రాణ వాయువు పొందుదాం.. అన్న మిథున్ శాలి

## జనసేన పార్టీ నాయకులతో కలిసి నాటిన మొక్కలు





**రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 05**

హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాణ్ణి జనసేన పార్టీ యువ కిశోరం, స్వర్గీయ డా బషీర్ తనయుడు మిథున్ శాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండల పరిధిలోని గాజులమండ్యం పంచాయతీ, దేశమ్మ నగర విలేజ్ లో పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత భావించి ఈరోజు నాటిన విత్తనం – రేపటి తరాలకు జీవనాధారం, పచ్చదనం పెంచుదాం– ప్రకృతిని పరిరక్షిద్దాం అని ఆంధ్రప్రదేశ్‌ను హరిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం అనే తపనతో చెట్లు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన రేణిగుంట మండల నాయకులు, జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేడు ఐఐటీ తిరుపతిలో ఓపెన్ హౌస్




**స్వర్ణ సాగరం ఏర్పేడు :**

జేఈఈ అడ్వాన్స్‌డ్--2026 అర్హత సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల కోసం భారతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఐఐటీ ) తిరుపతి జూన్ 6వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. విద్యార్థులకు ఐఐటీ తిరుపతి విద్యా కార్యక్రమాలు, క్యాంపస్ అభివృద్ధి, విద్యార్థి జీవనం, హాస్టల్ సౌకర్యాలు, ఆరోగ్య సేవలు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్యూయల్ డిగ్రీలు, ఇంటర్‌డిసిప్లినరీ కోర్సులు, బ్రాంచ్ మార్పు విధానం, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించనున్నారు. విద్యార్థులు ప్రత్యక్షంగా లేదా ఆన్‌లైన్‌లో పాల్గొనే అవకాశం కల్పించారు.ఉదయం 10 గంటలకు సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనంతరం అకాడమిక్ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ రామకృష్ణ సాయి గోర్తి విద్యా కార్యక్రమాలపై వివరాలు అందించనున్నారు. తర్వాత విద్యార్థులతో పరస్పర చర్చా కార్యక్రమం, క్యాంపస్ సందర్శన నిర్వహించనున్నారు.జేఈఈ అడ్వాన్స్‌డ్ అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఐఐటీ తిరుపతి అధికారులు కోరారు.

# గ్రీన్ ప్యానల్ కంపెనీ యాజమాన్యంపై ఫిర్యాదు

**పెళ్లకూరు స్వర్ణసాగరం జోన్ 5.**



పునబాక గ్రామ సమీపంలో ఉన్న గ్రీన్ ప్యానెల్ ప్లైవుడ్ పరిశ్రమ యాజమాన్యంపై అదే గ్రామానికి చెందిన సీనియర్ దళితనేత యాగాన్ని బెన్ని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తొట్టంబేడు మండలంలో ఉన్న గ్రీన్ ప్యానెల్ పరిశ్రమకు పెళ్లకూరు మండలంలోని పునబాక గ్రామం మీదుగా స్థానిక నిరుపేద దళితులకు సంబంధించిన భూముల్లో అక్రమంగా ఏర్పాటుచేసిన రహదారి మార్గం మీదుగా పరిశ్రమకు పలు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇటీవల తమకు సంబంధించిన భూముల్లో పనులు చేసుకుంటుండగా పరిశ్రమకు సంబంధించిన బస్సు డ్రైవర్ అతివేగంగా జనాల మీదకు దూసుకెళ్లే విధంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేశాడని, ఈ విషయమై ప్రశ్నించగా కంపెనీ ప్రతినిధి బాలాజీ తనను కులం పేరుతో దూషించి దుర్భాషలాడమే కాకుండా, తమ సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ బస్ డ్రైవర్ నిర్లక్ష్యంపై ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెట్టి మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నట్లు వెల్లడించారు. అందువల్ల కంపెనీ ప్రతినిధి బాలాజీ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి, అక్కడ పనిచేస్తున్న కొందరు బస్సు డ్రైవర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పేదల భూముల్లో ఏర్పాటు చేసిన రోడ్డుకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నో దశాబ్దాలుగా పేదల కోసం, దళితుల కోసం అనేక పోరాటాలు చేస్తున్న తమపై కంపెనీ యాజమాన్యం కక్షపూరిత దూరంతో వ్యవహరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## బిసి గురుకుల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన తిరుపతయ్య...

స్వర్ణసాగరం న్యూస్, దొరవరిసత్రం మండలం, జూన్ 05



దొరవారి సత్రం మండల కేంద్రంలో ఉన్న జ్యోతిరావ్ పూలే బిసి బాలుర గురుకులం ప్రిన్సిపాల్ గా తిరుపతయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇదే గురుకులంలో లెక్చరర్ గా అనేక ఏళ్ళు పనిచేసి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా కొంతకాలం కొనసాగారు. ప్రభుత్వం గత ఏడాది రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా పదోన్నతి కల్పించి అనంతపురం జిల్లా మడకశిర గురుకులానికి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ పదవి విరమణ పొందడం, 2025-26 విద్యా వార్షిక సంవత్సరం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనేకమంది విద్యార్థులు ఫెయిల్ కావడంతో ఆ పొరపాట్లను సరి చేసి మళ్లీ పూర్వం సాధించిన 100 శాతం ఫలితాల కొరకు తిరుపతయ్యను రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో శుక్రవారం ఆయన తన బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నాపై నమ్మిక ఉంచి పెట్టిన బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తూ, విద్యార్థులు మంచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, వెల్లడించారు. ప్రిన్సిపాల్ తిరుపతయ్యకు సిబ్బంది సాదర స్వాగతం పలికారు.

## సంక్షేమం, దేశ అభివృద్ధి పీఎం నరేంద్ర మోడీకి సాధ్యం పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటాలి

### బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ యాదవ్



స్వర్ణ సాగరం ఓజిలి జూన్ 05:

భారతదేశం లో సంక్షేమం అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ యాదవ్ అన్నారు. పర్యావరణం దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు మండల కేంద్రమైన ఓజిలిలో మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా అమ్మ పేరుతో ఒక్కో మొక్కను నాటడంతో పర్యావరణాన్ని కాపాడాలన్నారు.పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఆధారపడి ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక్కో మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా ఈ బహత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. చెట్లు నాటే కార్యక్రమం ఈ నెలాఖరు దాకా నిర్వహిస్తామన్నారు. ఓజిలి మండలంలోని అన్ని పంచాయతీలలో బిజెపి ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువుల వాడకంపై మక్కువ. పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్, కురుగొండ సహకార సంఘం డైరెక్టర్ రవీంద్ర రాజు, మాజీ మండల బిజెపి అధ్యక్షులు వరప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేషయ్య, ప్రధాన కార్యదర్శులు గోపాల్ , గురు మస్తాన్ ,మాజీ సర్పంచ్ సాయిరాం, ఫణి,జి. వెంకటేశ్వర్లు, యువ నాయకులు ఆర్. వెంకటేశ్వర్లు, కోటి మాధవ్, కుమార్, కస్తూర్ రాజా ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు చెంబేడులో అగ్ని గుండం



పెళ్లకూరు, స్వర్ణ సాగరం జూన్ 5.

మండలంలోని చెంబేడు గ్రామం నందు శనివారం శ్రీరుక్మిణి సమేత శ్రీ పాండురంగస్వామి 17వ అనంద అగ్నిగుండ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు భజన భక్త బృందం తెలియచేసారు. అగ్నిగుండ వేడుకలు సందర్భంగా గ్రామంను విద్యుత్ దీపాలు అలంకరించి ద్వజస్తంభంను అంగరంగ వైభవంగా అలంకరణ చేశారు. శనివారం రాత్రి జరగనున్న పాండురంగ భజనలో భాగంగా ప్రారంభ గీతములు, కృష్ణ లీలలు, కోలాటం, పాండురంగస్వామి దండకం, నరసింహస్వామి దండకం మొదలగు భజనలు నేడు చెంబెడు గ్రామం నందు పలువురిని ఆకట్టునున్నాయి. శుక్రవారం సముద్ర స్నానం ఆచరించిన భజన బృందం నేడు 9స్నానాలు ఆచరించి సాయంత్రం కలిశ పూజ అనంతరం భక్తులు కంకణం కట్టుకొని అగ్నిగుండంలోప్రవేశించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాండురంగ స్వామి కృపా కటాక్షములు పొందుకోవాలని భజన బృందం తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణే మన బాధ్యత

### - శ్రీ సేవానాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

మనుబోలు, స్వర్ణ సాగరం :



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రీ సేవానాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో మనుబోలు కేఆర్ పురం సెంటర్లలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ ఫౌండర్ మాసిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తాము ఏటా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడమే కాకుండా, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం జూట్ బ్యాగులను కూడా పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.”చెట్లను మనం కాపాడితే, ఆ చెట్లు రేపు మనల్ని, భావి తరాలను కాపాడతాయి. భూతాపాన్ని తగ్గించాలంటే మొక్కలు నాటడం ఒక్కటే మార్గం” అని వారు ఉద్ఘాటించారు. చెట్లను నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని సభ్యులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సేవానాదం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం







శ్రీ సిటీ,స్వర్ణ సాగరం జూన్ 5, 2026:

ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026ను పురస్కరించుకుని శ్రీసిటీలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నివారణ పట్ల నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (ఖచీఇూ) ఆధ్వర్యంలో ఈ ఏడాది ప్రకటించిన “వాతావరణ మార్పులు” ) అనే అంశంకు అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. జీవావం ణ పునరుద్ధరణ, పునరుత్పాదక ఇంధన వినియోగం, బాధ్యతాయుత పారిశ్రామిక విధానాల ప్రోత్సాహం వంటి సమగ్ర చర్యలను శ్రీసిటీ చేపడుతున్నది.ఈ వేడుకల్లో భాగంగా సోలమ్ ఇండియా హైటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సమీపంలో నిర్వహించిన విస్తృత మొక్కల నాటుడు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ూూాజదీ) సభ్యులు శ్రీ ఎన్. నాగేశ్వరరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (ఛూజదీ) ప్రాంతీయ డైరెక్టర్ శ్రీమతి హెచ్.డి. వరలక్ష్మితో పాటు ఛూజదీ, ూూాజదీలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు. శ్రీ సిటీ హార్టికల్చర్ అండ్ ల్యాండ్స్కేపింగ్ విభాగం ఇన్చార్జి శ్రీ డి.ఎన్. రెడ్డి అతిథులను స్వాగతించారు. అనంతరం అతిథులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ, సుస్థిరాభివృద్ధి దిశగా కృషిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

సత్యవేడు అటవీ శాఖ రేంజ్ అధికారి శ్రీ త్రినాథ రెడ్డి గౌరవ అతిథిగా హాజరై తన సిబ్బందితో కలిసి మొక్క నాటి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ నాగేశ్వరరాజు మాట్లాడుతూ, “వాతావరణ మార్పులను ఎదుర్కొని, భూమి భవిష్యత్తును కాపాడటం మనందరి ఉమ్మడి బాధ్యత అని ప్రపంచ పర్యావరణ దినోత్సవం గుర్తుచేస్తోందని అన్నారు. “పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించడంలో పరిశ్రమలు, సమాజం కలిసి ఎలా పనిచేయవచ్చో శ్రీసిటీ చేపడుతున్న మొక్కల నాటుడు కార్యక్రమాలు, పర్యావరణ కార్యక్రమాలు చక్కని ఉదాహరణ. నేడు నాటిన ప్రతి మొక్క రేపటి హరిత, ఆరోగ్యకర, వాతావరణ మార్పులను తట్టుకునే భవిష్యత్తుకు పునాది”అని అన్నారు.ఈ సందర్భంగా శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో, “వాతావరణ మార్పులు ప్రస్తుతం అతిపెద్ద సవాలు. దీనిని ఎదుర్కొనేందుకు శ్రీసిటీ కార్యాచరణతో ముందుకు సాగుతోంది. భారీ స్థాయిలో మొక్కల నాటుడు కార్యక్రమాలు, పునరుత్పాదక ఇంధన వినియోగం, నీటి సంరక్షణ వంటి ప్రతి చర్య భూమిని సంరక్షించే పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ నిర్మాణానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణంపై మన ప్రభావాన్ని తగ్గిస్తూ బాధ్యతాయుత అభివృద్ధి కూడా వాతావరణానికి అనుకూలంగా ఉండగలదని మేము నిరూపిస్తున్నాము” అని పేర్కొన్నారు.

శ్రీసిటీ హార్టికల్చర్ అండ్ ల్యాండ్స్కేపింగ్ విభాగం ఇన్చార్జి శ్రీ డి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ, శ్రీసిటీలో ఇప్పటివరకు 10 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు, ఈ ఏడాదిలో మరో పది వేలకుపైగా మొక్కలు నాటే ప్రణాళిక ఉందని తెలిపారు. స్థానికంగా లభించే 40 రకాల వృక్ష జాతులను ప్రవేశపెట్టే ప్రణాళికను అమలు చేస్తున్నామని చెప్పారు. పర్యావరణపరమైన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని శ్రీసిటీ జపాన్కు చెందిన మియావాకి అటవీకరణ విధానాన్ని అవలంబించిందని, ప్రస్తుతం ఇది ఏడవ దశలో కొనసాగుతోందని వివరించారు. సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే పరిమిత స్థలంలో అధిక సాంద్రతతో చెట్ల పెంపకానికి ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు.హరిత మౌలిక సదుపాయాలు, జీవవైవిధ్య పరిరక్షణ, వనరుల సమర్థ వినియోగం, సమాజ భాగస్వామ్యంతో కూడిన సుస్థిర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ నిర్మాణానికి శ్రీసిటీ కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని శ్రీసిటీలోని పలు పరిశ్రమలు కూడా ఘనంగా నిర్వహించాయి. బ్లూ స్టార్, పానాసోనిక్, హెల్తియం మెడ్టెక్, కింబర్లీ క్లార్క్, సుంద్రం ఫాస్టెనర్స్, నాఫ్ తదితర సంస్థల ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటడంతో పాటు పలు హరిత కార్యక్రమాలు చేపట్టారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సి ఆర్ వై రెండు రోజుల పర్యావరణ క్యాంపెయిన్ ప్రారంభం





## పర్యావరణ చాంపియన్లుగా చిన్నారుల తీర్చిదిద్దడమే లక్ష్యం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ శిసి ఆర్ వై -- బాలల హక్కులు రిరెండు రోజుల పర్యావరణ అవగాహన క్యాంపెయిన్ను ప్రారంభించింది. “ప్రకృతి నుంచి ప్రేరణ -- వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం” అనే అంతర్జాతీయ థీమ్ ఆధారంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.సి ఆర్ వై దక్షిణ ప్రాంతీయ డైరెక్టర్ జాన్ రాబర్ట్స్ మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో చిన్నారులు, కిశోర బాలబాలికలు, స్థానిక సమాజాలు మరియు భాగస్వామి సంస్థలతో కలిసి ఈ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాతావరణ మార్పులపై అవగాహన పెం పొందించడం, సామూహిక చర్యలను ప్రోత్సహించడం, పిల్లల్లో పర్యావరణ నాయకత్వాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడుతున్న అధిక ఉష్ణోగ్రతలు, కరవు, అకాల వర్షాలు, వరదలు, తుఫానులు, తీరప్రాంత కోత వంటి విపత్తుల ప్రభావం చిన్నారులపై తీవ్రంగా పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అడవుల నరికివేత, గనుల తవ్వకాలు, కర్బన ఉద్గారాలకు పిల్లలు కారణం కాకపోయినా, వాటి దుష్పరిణామాలను అత్యధికంగా వారు భరిస్తున్నారని తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, అండమాన్-నికోబార్ దీవుల్లోని 99 గ్రామాల్లో ఈ క్యాంపెయిన్ ప్రారంభమైంది. ఇందులో భాగంగా వాతావరణ మార్పులపై చర్చలు, రచనా కార్యక్రమాలు, “నా కలల హరిత గ్రామం -- హరిత పాఠశాల” అంశంపై పోస్టర్ రూపకల్పన, వ్యర్థ పదార్థాలతో ఉపయోగకర వస్తువుల తయారీ, పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, సీడ్ బాల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సి ఆర్ వై భాగస్వామి సంస్థ ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. వి. రమణ మాట్లాడుతూ, రెండు రోజుల క్యాంపెయిన్లో తొలి రోజు ఆరు గ్రామాల్లో, రెండో రోజు నాలు గు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె. నారాయణ మాట్లాడుతూ, నేడు చేసే చిన్న చిన్న పర్యావరణ పరిరక్షణ చర్యలే రేపటి తరానికి సుస్థిర భవిష్యత్తును అందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు.క్యాంపెయిన్ తొలి రోజు కొత్త వీరాపురం, నచ్చనేరి, బీవీ పురం, గురువ రాజుపల్లి, కందాడు, బత్తినయ్య కాలనీ గ్రామాల్లో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల ను వాతావరణ యోధులుగా తీర్చిదిద్దడం, సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.

# వాకాడులో కూటమి ప్రభుత్వంపై నిరసన సెగ





## వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తి కార్యక్రమం

### వైసిపి పార్టీ సి ఈ సి సభ్యులు కొడవలూరు భక్తవత్సలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ

### ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్న వ్యాఖ్యలు

స్వర్ణసాగరం వాకాడు

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినప్పటికీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వెన్నుపోటు పొడిచారని రాష్ట్ర వైసీపీ పార్టీ సీఈసీ సభ్యులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తిన సందర్భంగా వైసీపీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వాకాడు మండల కేంద్రంలోని పల్లిపాలెం వద్ద ఏర్పాటుచేసిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వెన్నుపోటు రెండేళ్ళు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో పూర్తిగా విఫలమయిందని.ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీలను విస్మరించి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని.యువతకు నిరుద్యోగ భృతి 3000,ప్రతి మహిళకు నెలకు 1500,సంవత్సరానికి 3 సిలిండర్లు, తల్లికివందనం కింద విద్యార్థులు 15 వేలు,వంటి హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసారని ప్రజలకు అండగా వైసీపీ పార్టీ ఉంటుందని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని. 2024 లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ పార్టీ కి 40%ఓట్లు నమోదయ్యాని వారికి పార్టీ ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటుందని అయన తెలిపారు. అనంతరం ప్రభుత్వం హామీలను వెలువరుచిన కర పత్రాలను పార్టీ నాయకుల సమక్షంలో దహనం చేసారు. ఈ కార్యక్రమం లో వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు సుధాకర్ నాయుడు,మాజీ ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, అనిల్ రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి,గూడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, తుపిలి మధు రెడ్డి,లోక కళ్యాణ్, ఎకేష్, ఆనం నవీన్, వైవీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 6/5/2026 10:24 PM Page 5



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

# మన పర్యావరణమే మన ఆయుష్షు





## జనసేన పార్టీ పేట బ్రదర్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో మొక్కల నాటడం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేన పార్టీ పేట బ్రదర్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో మొక్కల నాటడం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన 2.5 కోట్ల సీడ్ బాల్స్ కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని తెలిపారు. చెరువుల గట్లు, ఖాళీ ప్రదేశాలు, మొక్కలు లేని ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో సీడ్ బాల్సు వ్యాప్తి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపొందించడానికి విశేషంగా దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం వల్ల జీవవైవిధ్యం పెరగడంతో పాటు వర్షపాతం మెరుగుపడటం, ప్రాణవాయువు (ఆక్సిజన్) సరఫరా పెరగడం, పర్యావరణ సమతుల్యత సాధించడం, సుస్థిర అభివృద్ధికి తోడ్పడటం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. అలాగే పర్యావరణ స్వచ్ఛత మరియు హరిత వాతావరణం అభివృద్ధి చెందుతుందని తెలిపారు."మన పర్యావరణం -- మన బాధ్యత" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, డాక్టర్ నక్కా ప్రసాద్, మహర్షి రెడ్డి, లక్ష్మణ్, నాగరాజు, సాయి, పసల ఎలీషా పాల్గొన్నారు. అలాగే వీర మహిళ మరియు టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

- బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ



మనుబోలు, స్వర్ణ సాగరం:

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యాలయంలో శుక్రవారం మండల కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల ఇంచార్జ్ రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాల 7 రోజుల పాటు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై కార్యకర్తలతో సమగ్రంగా చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు చేపట్టిన 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా, సమావేశం అనంతరం నాయకులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు అల్లా బాషా, చక్కర మణి, బోలా శీను, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మండపం పక్కన అనుమతులు లేకుండా రాగి కడియాల విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు

శ్రీకాళహస్తి రూరల్ స్వర్ణ సాగరం



శ్రీకాళహస్తి దేవస్థానం అన్న దానం మండపం సమీపంలో ఆలయ అధికారుల అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు అనధికారికంగా రాగి కడియాలు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు .భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో అనుమతి లేకుండా రాగి కడియాల విక్రయాలు నిర్వహించడం వల్ల భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొంటున్నారు. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ కార్యకలాపాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.దేవస్థానం పరిసర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులు విచారణ చేపట్టి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు మరియు భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఆలయ పవిత్రత, భక్తుల సౌకర్యాల పరిరక్షణ కోసం దేవస్థానం యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ సమావేశం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి, జూన్ 5: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్)) కార్యక్రమానికి సంబంధించిన అవగాహన సమావేశం పట్టణ అధ్యక్షుడు జి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, పార్లమెంట్ సభ్యులు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ నాయకులు, బూత్ స్థాయి నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు హాజరై పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల జూలై వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాల ధృవీకరణ (వోటర్ వెరిఫికేషన్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు బీఎల్‌వోలకు పూర్తిస్థాయిలో సహకరించి, సరైన సమాచారాన్ని అందించాలని కోరారు.ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలు సక్రమంగా నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే పార్టీ శ్రేణులు ప్రజలకు అవగాహన కల్పించి, ఓటరు ధృవీకరణ ప్రక్రియ విజయవంతం కావడానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాసముద్రం టోల్ ప్లాజా వద్ద మొక్కలు నాటిన టోల్ ప్లాజా సిబ్బంది

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. జూన్ 5





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మహాసముద్రం టోల్ ప్లాజా వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026–27 సందర్భంగా "ఏక్ పెడ్ మా కే నామ్ 2.0 కార్యక్రమాన్ని బంగారుపాళెం బైపాస్ వద్ద వృక్షారోపణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించి ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ రామారావు, రెసిడెంట్ ఇంజనీర్ హజరత్ రెడ్డి, ప్లాజా మేనేజర్ కృష్ణ చైతన్య, ఓ ఢ ఎం మేనేజర్ కిరణ్ కుమార్, సేఫ్టీ మేనేజర్ రవికుమార్ కె., ఇన్సిడెంట్ మేనేజర్ బుక్క గిరి బాబు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ హెచ్ ఐ టి , నమ్రత్న యుఎన్‌ఎం లైఫ్ కేర్ బృందాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "ఒక చెట్టు -- ఒక తల్లి పేరుతో" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో విశేషంగా దోహదపడింది. వృక్ష సంపదను కాపాడాలని, పర్యావరణాన్ని పెంపొందించాలని అక్కడి అధికారులు తెలియజేశారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

### -- ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలి: న్యాయవాదులు

శ్రీకాళహస్తి రూరల్ స్వర్ణ సాగరం



శ్రీకాళహస్తి, జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పాత బస్టాండ్ వద్ద న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికిపాటి రమేష్, శ్రీరామ్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, దాని స్థానంలో నార సంచులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి కుటుంబం తమ ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు చైతన్యవంతంగా వ్యవహరించి, స్వచ్ఛమైన మరియు హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని తెలిపారు. ఎక్కడైనా అన్యాయం జరిగినప్పుడు చట్టపరమైన హక్కులపై అవగాహన ఉంటే న్యాయం పొందడం సులభమవుతుందని వివరించారు. న్యాయ అవగాహన సమాజంలో న్యాయం, సమానత్వం పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రజలకు నార సంచులను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్శ్రీకాళహస్తి, జూన్ 5:

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్. అన్సారీ ఆదేశాల మేరకు, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ పిలుపుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.పోలీస్ శాఖ అనుమతితో శ్రీకాళహస్తి 1 టౌన్ పోలీస్ స్టేషన్, 2 టౌన్ పోలీస్ స్టేషన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణల్లో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్తో పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. విష్ణుకాంత్, రాయలసీమ జోన్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు మునీ గోవిందు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబ్దుల్ కలాం, జిల్లా ఇన్చార్జి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు చెంచు రత్నం, జిల్లా మహిళా విభాగం ఇన్చార్జి వి. అపర్ణ, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కండ్రిగ శిరీష, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ సర్దార్, పట్టణ కార్యదర్శి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.తిరుపతి జిల్లా అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ అధికారులు అభినందించారు. కార్యక్రమానికి సహకరించిన పోలీస్ శాఖ సిబ్బందికి వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటాలి: కోలా ఆనంద్

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి, జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర నాయకత్వం పిలుపునిచ్చిన "మా నామ్ కే ఏక్ పెడ్" కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కోలా ఆనంద్ కార్యకర్తలతో కలిసి భాస్కర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు వర్షపాతం పెరగడం, జీవవైవిధ్యం అభివృద్ధి చెందడం, ఆక్సిజన్ స్థాయిలు మెరుగుపడటం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. భారతీయ జనతా పార్టీ చేపట్టిన "మా నామ్ కే ఏక్ పెడ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్త ఇందులో భాగస్వామి కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీద రైతులకు పాసుపుస్తకాల పంపిణీ



నాగలాపురం మండలం వెల్లూరు గ్రామంలో రీ–సర్వే పూర్తైన భూములకు సంబంధించిన 308 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను శుక్రవారం సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యుడు కోనేటి.ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూ హక్కుల పరిరక్షణకు పాసుపుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రీ–సర్వే ద్వారా భూముల వివరాలు స్పష్టంగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు.రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని వివరాలను పాసుపుస్తకాల ద్వారా తెలుసుకోవచ్చున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ఈ పాసుపుస్తకాలను అందజేస్తోందని చెప్పారు.భవిష్యత్తులో రైతులకు రుణాలు,ఇతర ప్రభుత్వ పథకాల అమలులో ఇవి దోహదపడతాయని వివరించారు. కార్యక్రమంలో పలువురు రైతులకు ఎమ్మెల్యే స్వయంగా పాసుపుస్తకాలు అందజేశారు.ఈ క్రమంలో ఆర్ అండ్ బి రోడ్డు అధికారులు పాల్గొనగా వారి సమక్షంలోనే కోనేటి ఆదిమూలం రోడ్డు పరిస్థితిని అడగగా జూన్ జూలై నెలలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేట పోలీస్ సిబ్బందితో ముఖాముఖి ! డిఎస్పి చెంచుబాబు

### క్రమశిక్షణ ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలతో మమేకం అవ్వండి

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట జూన్ 05 :




సూళ్లూరుపేట ప్రజలకు మరింత మెరుగైన,పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని నాయుడుపేట డివిజన్ ల డీఎస్పీ జి.చెంచుబాబు పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో ఆయన ప్రత్యేక ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో సిబ్బంది పాటించాల్సిన జాగ్రత్తలు,క్రమశిక్షణ,ప్రజల పట్ల మర్యాదపూర్వక ప్రవర్తన వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే సిబ్బంది ఎదుర్కొంటున్న మానసిక,వృత్తిపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్న డీఎస్పీ,త్వరితగతిన తమ సమస్యలను పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇలాంటి సమావేశాలు అధికారులకు,సిబ్బందికి మధ్య నమ్మకాన్ని,పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ,ఎస్సై అజయ్ కుమార్, ఏఎస్సై సుబ్రహ్మణ్యం రాజు,తడ ఎస్సై కొండపనాయుడు,శ్రీహరికోట ఎస్సై భానుప్రసన్నతో సహా సర్కిల్ పరిధిలోని సుమారు 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 100 కథలు రిజెక్ట్.. ఎట్టకేలకు కొత్త సినిమాను లైన్‌లో పెట్టిన వైష్ణవ్ తేజ్!

'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆదికేశవ ఇచ్చిన దెబ్బ వైష్ణవ్ మీదా చాలా పడింది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి

# బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సునామీ.. తొలిరోజే రూ. 135 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ రా అండ్ రస్టిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం.. టీజర్ రిలీజ్



టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్ర చేస్తున్న సినిమా 'ద ఇండియన్ స్టోరీ'. మన దేశంలో పురుగు మందుల వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయే అంశం ఆధారంగా ఈ మూవీ తీశారు. ఇందులో కాజల్.. న్యాయవాదిగా కనిపించనుంది. కోర్ట్ రూమ్ డ్రామాగా దీన్ని తెరకెక్కించారు. వచ్చే నెల 24న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. అయితే సినిమాలోని విజువల్స్ ఏం చూపించకుండా కాన్సెప్ట్ ఏం ఉండబోతుందనే స్లైడ్స్ మాత్రమే వేశారు. 'మనం ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం', '50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల పురుగు మందులు వాడుతున్నాం', '20 కోట్ల మంది ప్రజలు వీటి బారిన పడ్డారు', 'ప్రతి మూడు కుటుంబాల్లో ఒకటి క్యాన్సర్‌తో పోరాడుతోంది', 'ప్రతి నిమిషానికి ఒకరిద్దరు చనిపోతున్నారు', 'ప్రతి ఏడాది 10 లక్షల మందికి పైగా చనిపోతున్నారు', ఇదే 'ద ఇండియా స్టోరీ' అని చూపించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# శివాజీ టీషర్ట్ వేసుకుని చిక్కుల్లో పడ్డ రితేష్ దేశ్‌ముఖ్.. నెటిజన్ల ఆగ్రహంతో క్షమాపణలు!



బాలీవుడ్ ప్రముఖ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ఉన్న టీషర్ట్ వేసుకోవడం వల్ల తలెత్తిన వివాదంపై సోషల్ మీడియా వేదికగా బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇటీవల రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ముద్రించి ఉన్న ఒక టీషర్ట్‌ను ధరించగా, దానికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే దీనిపై శివాజీ మహారాజ్ అనుచరులు, మరాఠా సంఘాలు, నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శివాజీ మహారాజ్ వంటి మహోన్నత వ్యక్తి చిత్రాన్ని టీషర్ట్‌లపై ముద్రించి ధరించడం ఆయనను అవమానించడమేనని, ఇది మరాఠా ప్రజల సెంటిమెంట్లను దెబ్బతీసిందని వారు మండిపడ్డారు. ఈ వివాదం రోజురోజుకూ ముదరడంతో నటుడు రితేష్ దేశ్‌ముఖ్ వెంటనే స్పందించి, తన వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే తనకు ఎనలేని గౌరవమని, ఆయన ఎప్పుడూ తన గుండెల్లోనే ఉంటారని రితేష్ పేర్కొన్నారు. ఆ టీషర్ట్ వేసుకోవడం వెనుక ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశం తనకు లేదని, కేవలం తనకున్న అభిమానాన్ని చాటుకోవడానికే అలా చేశానని ఆయన వివరించారు. అయినప్పటికీ దీని వల్ల శివాజీ మహారాజ్ ప్రేమికులు మరియు అనుచరుల మనోభావాలు దెబ్బతిన్నాయని తనకు తెలిసిందని, అందుకే తాను హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నానని రితేష్ మరాఠీ, హిందీ భాషల్లో ఒక సుదీర్ఘమైన నోట్‌ను విడుదల చేశారు.




# నిర్మాతగా మారిన నాగచైతన్య..

## నాగార్జున క్లాప్‌తో గ్రాండ్‌గా ప్రారంభమైన 'దూత 2'

అక్కినేని అభిమానులకు మరియు ఓటీటీ ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో సంచలన విజయం సాధించిన సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'దూత' సీక్వెల్ అధికారికంగా ప్రారంభమైంది. 'దూత సీజన్ 2' పూజా కార్యక్రమాలు అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ క్రేజీ సీక్వెల్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి కింగ్ అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి, ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి చిత్ర యూనిట్ మొత్తానికి తన ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు. ఈ సిరీస్‌తో అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో ఒక మైల్‌స్టోన్ చాప్టర్ మొదలైంది. కేవలం హీరోగానే కాకుండా, ఈ 'దూత 2' సిరీస్ ద్వారా ఆయన నిర్మాతగా సరికొత్త అవతారమెత్తారు. అన్నపూర్ణ స్టూడియోస్ మరియు నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత శరత్ మరార్‌లతో కలిసి చైతన్య స్వయంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండటం విశేషం. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా నాగచైతన్య స్పందిస్తూ, దూత సెకండ్ చాప్టర్‌లో అడుగుపెట్టడం, అలాగే నిర్మాతగా తన మొదటి అడుగు పడటం చాలా సంతోషంగా ఉందని, ఇదొక శుభపరిణామమని, ఇకపై మరింత మ్యాజిక్ క్రియేట్ అవ్వబోతోందంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. మొదటి సీజన్‌ను మైండ్ బ్లోయింగ్ ట్విస్టులతో అద్భుతంగా తెరకెక్కించిన టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె. కుమార్ ఈ రెండో సీజన్‌ను కూడా దర్శకత్వం వహిస్తున్నాడు. మొదటి సీజన్‌లో కీలక పాత్రలు పోషించిన మలయాళ నటి పార్వతి తిరువోతు, తమిళ నటి ప్రియా భవానీ శంకర్ ఈ సీక్వెల్‌లోనూ నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఇషాన్ ఛాబ్రా సంగీతం అందిస్తుండగా, ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే పద్మాకర్, ప్రవళ్య, అనుష పుంజాల తదితరులు ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పర్యవేక్షణలో భాగస్వాములుగా ఉన్నారు.